జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి బుధవారం 17 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



### ఏ బిల్లునూ ఇష్టారాజ్యంగా
## మార్చకూడదు

- ఎవరైనా వ్యక్తిగత అభిలాష, పక్షపాతం, స్వేచ్ఛ ఆధారంగా చట్టాలు చేయకూడదు
- గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ ఇచ్చే జీ- రామ్- జీ పథకాన్ని రద్దు చేసి కొత్త బిల్లుతో భర్తీ చేయడం అన్యాయం
- గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలోని కోట్లాది కుటుంబాలకు రక్షణ కవచం.
- కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా

## మావోయిస్టు హింసాత్మక ఘటనలు 89శాతం తగ్గుముఖం



- కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్
- 2010లో గరిష్టంగా 1,936 ఘటనలు నమోదవగా.. 2025 నాటికి 222కు చేరాయి
- వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు తీసుకువచ్చిన జాతీయ విధానం-కార్యచరణ ప్రణాళిక సమర్థవంతంగా అమలవుతోంది
- గిరిజన, మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం మావోయిజం మూల కారణాలను పరిష్కరించింది

## ఆస్ట్రేలియా తరహాలో భారత్‌లోనూ కాల్పులు జరిగే అవకాశం



- ఇంటెలిజెన్స్ హెచ్చరిక
- ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్‌లో తండ్రీకొడుకుల కాల్పులు, 16 మంది మృతి
- ఐసిస్ భావజాలంతోనే ఈ దాడికి పాల్పడినట్లు నిర్ధారణ
- భారత్‌లో న్యూ ఇయర్ వేడుకల లక్ష్యంగా దాడులు జరగొచ్చని నిఘా వర్గాల హెచ్చరిక
- దాడికి పాల్పడిన ఉగ్రవాదులు భారత పాస్‌పోర్టులు వాడినట్లు వెల్లడి
- గోవా వంటి పర్యాటక ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని సూచన


# త్వరలో ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు

- ప్రజలకు వైద్య ఖర్చులు తగ్గాలి
- ప్రభుత్వంతో కలిసి గేట్స్ ఫౌండేషన్ ముందుకు
- 'వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా డబ్ల్యూహెచ్ఓ లాంటి సంస్థలు నిర్దేశించిన అంశాలను అమలు చేస్తున్నాం
- ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నాం
- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశాం
- రియల్ టైమ్ లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ప్రాజెక్టు పని చేస్తుంది.
- వైద్యారోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

ప్రజారోగ్య పరిరక్షణకు మెరుగైన విధానాలను అవలంబిస్తూ ప్రజలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోవడంతోపాటు... నిపుణుల సలహాలను తీసుకోవాలని సీఎం సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సమీక్షించారు. ఈ మేరకు గేట్స్ ఫౌండేషన్ తో కలిసి వైద్యారోగ్య రంగంలో ప్రభుత్వం అమలు చేస్తోన్న సంజీవని సహా వివిధ ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మెరుగైన ప్రజారోగ్య నిర్వహణకు గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వైద్యారోగ్య రంగంలోని నిపుణులతో కూడిన 10 మంది సభ్యుల బందాన్ని ఏర్పాటు చేశారు. యూఎన్ఎయిడ్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పీటర్ పాయిట్, ప్రపంచ ఆరోగ్య సంస్థ సీనియర్ శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్, ఎఐజీ ఛైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, - మిగతా3లో




## థాయ్-కంబోడియా సరిహద్దు వివాదం..

- తీవ్రమవుతున్న ఘర్షణలు.. థాయ్‌లాండ్ కీలక డిమాండ్
- కాల్పుల విరమణపై ముందు కంబోడియానే ప్రకటించాలని థాయ్‌లాండ్ డిమాండ్
- తమ భూభాగంపై కంబోడియానే దాడికి పాల్పడిందని ఆరోపణ
- సరిహద్దు ఘర్షణల్లో ఇప్పటివరకు 32 మంది మృతి
- దాదాపు 8 లక్షల మంది ప్రజలు నిరాశ్రయులుగా మారిన వైనం



## టీడీపీ రథసారథులు వీరే!

### 11 జిల్లాలలకు కొత్త అధ్యక్షుల పేర్లు ఖరారు
### గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీఎం చంద్రబాబు

**అమరావతి**

తెలుగుదేశం పార్టీకి సంబంధించి 11 జిల్లాలకు కొత్తగా అధ్యక్షుల పేర్లు దాదాపు ఖరారయ్యాయి. ఈ మేరకు సీఎం చంద్రబాబు పేర్లను ఖరారు చేశారు. చట్టసభలకు ఎన్నిక కాని వారు, నామినేటెడ్ పోస్టులు దక్కని వారు ఈ పదవులకు పోటీ పడ్డారు. వీరిలో కొందరి పేర్లను అధిష్ఠానం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వారికి సమాచారం అందింది. త్వరలో దీనిపై పార్టీ అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశముంది. విశ్వసనీయ వర్గాలు తెలిపిన ప్రకారం జిల్లా అధ్యక్షుల పేర్లు ఇవీ.. కాలవ శ్రీనివాసులు (అనంతపురం), ఎంఎస్ రాజు (శ్రీసత్యసాయి), కిమిడి నాగార్జున (విజయనగరం), సుబ్బారెడ్డి (నంద్యాల), పనబాక లక్ష్మి (తిరుపతి), షణ్ముగం (చిత్తూరు), సుగవాసి ప్రసాద్ (అన్నమయ్య), ఉగ్ర నరసింహారెడ్డి (ప్రకాశం), రేచర్ల వెంకటేశ్వరరావు (నెల్లూరు), సలగల రాజశేఖర్ (బాపట్ల), కొమ్మాలపాటి శ్రీధర్ (పల్నాడు)ల పేర్లు దాదాపు ఖరారైనట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

### వాజ్ పేయి మార్గంలోనే
## ప్రధాని మోదీ పాలన

- చంద్రబాబు ఢిల్లీ వెళితే సొంత కొడుకు వచ్చినంతగా వాజ్ పేయి సంతోషపడేవారు
- మచిలీపట్నంలో వాజ్ పేయి విగ్రహావిష్కరణ
- హాజరైన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి వాజ్ పేయి అని కితాబు
- తనకు స్ఫూర్తినిచ్చిన నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయినే అని వెల్లడి
- తెలుగు జాతి అటల్ జీకి ఎప్పటికీ రుణపడి ఉంటుందని ఉద్ఘాటన

**అమరావతి**

తన జీవితాన్ని దేశానికే అంకితం చేసిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి అని, ఆయన పేరు చెబితేనే నమ్మకం, అభివృద్ధి, సుపరిపాలన గుర్తుకు వస్తాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. భారతరత్న వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా, ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నిర్వహించిన 'అటల్ సందేశ్-మోదీ సుపరిపాలన' బస్సు యాత్రలో లోకేశ్ ముఖ్య అతిథిగా - మిగతా3లో





## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు

- గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- రాహుల్ గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు మోదీకి నచ్చవని వ్యాఖ్య
- • ఈ పథకాన్ని బలహీనపరచాలని పదేళ్లుగా చూస్తున్నారని ఆరోపణ
- గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకం




## నేషనల్ హెరాల్డ్ కేసులో బిగ్ రిలీఫ్

- సోనియా, రాహుల్ గాంధీలకు బిగ్ రిలీఫ్ ఊరట
- నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు దాఖలు చేసిన విషయం తెలిసిందే.
- ఈ కేసును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది.
- కేవలం ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుగుతోంది

# కొత్త కానిస్టేబుళ్లకు అపాయింట్ మెంట్ లెటర్స్



- మంగళగిరిలో 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా నియామక పత్రాలు
- కేసులను అధిగమించి ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి
- వివేకా హత్య కేసును ప్రస్తావిస్తూ పోలీసుల పనితీరుపై కీలక వ్యాఖ్యలు
- ఈ నెల 22 నుంచి కొత్త కానిస్టేబుళ్లకు శిక్షణ

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఎంపికైన 5,757 మంది పోలీస్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం మంగళగిరిలో మంగళవారం జరిగింది. మంగళగిరి ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరై అభ్యర్థులకు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. "కానిస్టేబుల్ ఉద్యోగాలపై ఉన్న కేసులను అధిగమించి, నాలుగేళ్ల నిరీక్షణకు తెరదించుతూ నియామకాలు పూర్తి చేశాం. మా ప్రభుత్వంలో ఉద్యోగాలు వస్తాయి... వేరే వాళ్లు వస్తే పోతాయి" అని అన్నారు. తన హయాంలో - మిగతా3లో

# దివ్య వృక్షాల పెంపకంపై టీటీడీ దూరదృష్టి

**తిరుమల :** దేశంలోనే తొలిసారిగా ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు దిశానిర్దేశం చేసే దివ్య వృక్షాల ప్రాజెక్టుకు టీటీడీ శ్రీకారం చుట్టింది. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం ప్రాచీన, ఆగమ శాస్త్రాలకు అనుగుణమైన హిందూ దేవాలయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన ధ్వజస్తంభాల నిర్మాణానికి అవసరమైన దివ్య వృక్షాలను టీటీడీ స్వయంగా పెంచి, పరిరక్షించి వినియోగించడమేనన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో రూపొందించిన తిరుమల అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు ఉంటుందన్నారు. సంప్రదాయాల పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే బాధ్యతాయుత పాలనకు ఇది నిదర్శనమని బీ.ఆర్ నాయుడు అన్నారు. ధ్వజస్తంభం కేవలం నిర్మాణాత్మక అంశం మాత్రమే కాదు. అది భౌతిక లోకానికి, దైవ లోకానికి మధ్య ఉన్న శాశ్వత బంధానికి ప్రతీకగా నిలుస్తుంది. ఆలయ ప్రాంగణంలో నిటారుగా నిలిచి ఉండే ధ్వజస్తంభం భక్తి, పవిత్రత, దైవ సన్నిధిని ప్రతిబింబిస్తుంది. ఆగమశాస్త్రాల ప్రకారం ధ్వజస్తంభం నిటారుగా పెరిగిన ఒకే చెట్టుకు చెందిన పవిత్ర వృక్ష కాండంతో తయారు చేయాలి. ఆ వృక్షాన్ని ఆధ్యాత్మిక, జ్యోతిష్య, విధి విధానాలకు అనుగుణంగా ఎంపిక చేసి, ఏళ్ల తరబడి సంరక్షించి, ఆపై శాస్త్రోక్తంగా కైంకర్యాలు నిర్వహించిన అనంతరం వినియోగిస్తారు.

ఆగమ సంప్రదాయాల ప్రకారం ధ్వజస్తంభాల తయారీలో సాధారణంగా టేకు, ఏగిశా (ఇండియన్ కినో), టెర్మినేలియా, షోరియా జాతికి చెందిన వృక్షాలను వినియోగిస్తారు. ఇవి బలంగా, దీర్ఘకాలికంగా నిటారుగా పెరిగే స్వభావం కలిగి ఉండటం వల్ల ధ్వజస్తంభం అవసరాలకు అనుకూలంగా ఉంటాయి. పరిపక్వత చెందిన తర్వాత ఆ వృక్షాన్ని శాస్త్రోక్తంగా పూజించి, ఆపై ధ్వజస్తంభంగా రూపకల్పన చేస్తారు. అనంతరం దానిని కవచంతో కప్పి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లాంటి అత్యంత పవిత్ర ఆలయాల్లో స్వర్ణ కవచంతో అలంకరిస్తారు. ఇక రాజగోపురం, గర్భగుడి విమానం మధ్య పవిత్ర ప్రదేశంలో ప్రతిష్ఠించే ధ్వజస్తంభంపై గరుడ ధ్వజాన్ని ఆవిష్కరిస్తారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల ప్రారంభాన్ని ప్రకటించే ఈ ధ్వజారోహణం సమస్త లోకాల్లోని దేవతలను ఆహ్వానించే శుభ సూచకంగా నిలుస్తుంది. ఇక దేశవ్యాప్తంగా 60కి పైగా ఆలయాలను టీటీడీ నిర్వహిస్తోంది. భవిష్యత్తులో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాలను ఆగమ నియమాలకు అనుగుణంగా నిర్మించే బాధ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ దివ్య వృక్షాల ప్రాజెక్టును అత్యంత దూరదృష్టితో ప్రారంభిస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా కాలక్రమేణ మార్పు అవసరమైన ధ్వజస్తంభాల స్థానంలో శాస్త్రోక్తంగా కొత్త ధ్వజస్తంభాలను




ఏర్పాటు చేస్తారు. భవిష్యత్తులో టీటీడీ నిర్మించనున్న ఆలయాలకు అవసరమైన ధ్వజస్తంభాల కోసం పవిత్రమైన కలపను ముందుగానే సిద్ధం చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భాగంగా సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దివ్య వృక్షాల ప్రాజెక్టు కోసం కేటాయించాలని టీటీడీ బోర్డు ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు అమలుతో, ధ్వజస్తంభాల కోసం అవసరమైన దివ్య వృక్షాలను స్వయంగా పెంచే తొలి దేవాలయ సంస్థగా టీటీడీ దేశంలో చరిత్ర సృష్టించనుంది. దీని ద్వారా ఆగమ శుద్ధి, ఆధ్యాత్మిక పవిత్రత, పర్యావరణ బాధ్యత, సంస్థాగత స్వావలంబనను తరతరాలకు కొనసాగించగలుగుతామని టీటీడీ స్పష్టం చేసింది.

### ఇక థర్డ్ పార్టీ తనిఖీలు

కల్తీ నెయ్యి, నకిలీ పట్టు దుపట్టాలకు సంబంధించిన కేసుల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న సేకరణ, నాణ్యత తనిఖీ వ్యవస్థలను బలోపేతం చేయాలని టీటీడీ భావిస్తోంది. నెయ్యి కల్తీ కేసుపై ప్రస్తుత దర్యాప్తులో సరఫరా గొలుసులో తీవ్రమైన లోపాలు వెల్లడయ్యాయని, నాణ్యత, జవాబుదారీతనం నిర్ధారించడానికి స్పష్టమైన, ఏకరీతి సేకరణ వ్యవస్థ అవసరాన్ని టీటీడీ ఆలోచన చేస్తోందిసేకరణలో లొసుగులను నిలిపివేయడానికి సమగ్ర సేకరణ మాన్యువల్ అవసరమని ట్రస్ట్ బోర్డు భావించిందని ఓ అధికారి తెలిపారు. థర్డ్ పార్టీ సర్టిఫికేషన్ విషయంలో భారత ఆహార భద్రత, ప్రమాణాల అథారిటీ నిబంధనలకు అనుగుణంగా స్పష్టంగా నిర్వచించిన విధానాలు, సరఫరా గొలుసులను బలోపేతం చేయాలని టీటీడీ భావించింది. కల్తీని, నాణ్యత లేని సామాగ్రిని అడ్డుకోవడం, ఆలయ సంబంధిత సేవలకు ఉపయోగించే పదార్థాలపై విశ్వాసాన్ని పునరుద్ధరించడం దీని లక్ష్యమని అధికారి తెలిపారు.కొత్త మాన్యువల్ ట్రస్ట్.. టీటీడీ చేసే అన్ని కొనుగోళ్లకు మార్గదర్శకంగా పనిచేస్తుంది. ఇది ఉత్పత్తి వివరణలు, నమూనా సేకరణ, నిర్వహణ, నాణ్యత తనిఖీలు, సరఫరా ఒప్పందాలు, డెలివరీ షెడ్యూల్‌లు, సరఫరాదారులకు సాంకేతిక, ఆర్థిక అర్హత ప్రమాణాలకు సంబంధించిన విధానాలను చెబుతుంది.టీటీడీ తీసుకురాబోయే కొత్త వ్యవస్థకు అంతర్గత ప్రయోగశాల పరీక్ష కోసం స్పష్టమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలతో పాటు, తప్పనిసరి థర్డ్ పార్టీ ధృవీకరణ అవసరం. అన్ని సేకరణలు ఈటూరాంఎ, ఇతర వర్తించే నియమాలను కచ్చితంగా పాటించాలి.ఆలయ పూజలు, అన్నదానం, వసతి, ఇతర కార్యకలాపాల కోసం దాదాపు 300 రకాల సామాగ్రిని సేకరించడానికి టీటీడీ ప్రతి సంవత్సరం సుమారు రూ.700 కోట్లు ఖర్చు చేస్తుంది. నెయ్యి ఒక్కటే వార్షిక వ్యయం దాదాపు రూ.70 కోట్లు. గిడ్డంగి సామర్థ్యం సరిపోకపోవడం, ఆధునిక నిల్వ పద్ధతులు లేకపోవడంపై టీటీడీ బోర్డు ఆలోచన చేస్తోంది. ఎందుకంటే ఇది జాబితా నిర్వహణ, మెటీరియల్ నాణ్యత రెండింటికీ ప్రమాదాలను కలిగిస్తుంది.సంస్కరణల్లో భాగంగా క్లైమెట్ కంట్రోల్ స్టోరేజ్, శాస్త్రీయ జాబితా నిర్వహణ వ్యవస్థలు, ఉష్ణోగ్రత, తేమ, పరిశుభ్రత ఆటోమేటెడ్ పర్యవేక్షణ, డిజిటల్ ట్రాకింగ్ విధానాలు, అగ్ని మరియు ఆహార-భద్రత-అనుకూల మౌలిక సదుపాయాలతో కూడిన అదనపు గిడ్డంగి సౌకర్యాలను తీసుకురావాలని టీటీడీ భావిస్తోంది.

# జగన్‌కు రోజా షాక్

**తిరుపతి :** వైసీపీ పార్టీలో ఫైర్ బ్రాండ్లలో మాజీ మంత్రి రోజా ఒకరు. జగన్మోహన్ రెడ్డి పట్ల వీర విధేయత ప్రదర్శించిన నేతల్లో కూడా ఆమె ముందుంటారు. అయితే ఇటీవల ఆమె పెద్దగా కనిపించడం లేదు. సహజంగానే సినీ పరిశ్రమకు చెందిన ఆమె బిజీగా ఉంటారు. అందుకే కనిపించడం లేదని అంత భావించారు. అయితే ఆమె హై కమాండ్ పై మనస్థాపంతోనే పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నట్లు ప్రచారం మొదలైంది. అయితే రోజాపై ఇటువంటి ప్రచారం కొత్త కాదు. మొన్నటి ఎన్నికల ఫలితాల తర్వాత కూడా ఇదే తరహా ప్రచారం నడిచింది. ఆమె తమిళ చిత్ర పరిశ్రమ వైపు మళ్లీ వెళ్ళినట్లు.. అక్కడే స్థిరపడతారని టాక్ నడిచింది. రాజకీయాలు విడిచి పెడతారని కూడా విశ్లేషణలు వచ్చాయి. కానీ ఆమె తిరిగి తాడేపల్లి ప్యాలెస్ లో హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. కానీ ఇప్పుడు ఉన్నఫలంగా కనిపించడం లేదు. ఇటీవల జరిగిన పరిణామాలతోనే ఆమె కనిపించడం లేదని తెలుస్తోంది.చిత్తూరు జిల్లా నగిరి నుంచి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించారు రోజా. రెండుసార్లు కూడా అతి కష్టం మీద గెలిచారు. 2019లో రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభంజనం ఇచ్చింది. ఆ సమయంలో సైతం నగిరి నుంచి తక్కువ మెజారిటీతో గెలిచారు రోజా.



అయితే ఇందుకు సొంత పార్టీ నేతల వెన్నుపోటు కారణమని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేయకముందే దీనిపైనే రోజా ఫిర్యాదు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన కొత్త కాబట్టి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక పట్టించుకోలేదు. అయితే 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత రోజాకు మంత్రి పదవి ఇవ్వలేదు. అందుకు సొంత పార్టీ నేతలే అడ్డుకున్నారని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు. విస్తరణలో మంత్రి పదవి వచ్చాక అందరి లెక్క తేల్చుతానని హెచ్చరించారు. అయితే ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా, ఆపై మంత్రిగా వ్యవహరించిన రోజా సొంత పార్టీ వారిని లెక్క చేయలేదన్న విమర్శ ఉంది.మొన్నటి ఎన్నికల్లో రోజాకుటిక్కెట్టు ఇవ్వొద్దని సొంత పార్టీ నేతలే కోరారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఆమెపై ఎంతో నమ్మకం ఉంచి టికెట్ ఇచ్చారు. అయితే ఆమె ఘోరంగా ఓడిపోయారు. ఎన్నికల పోలింగ్ జరిగిన నాడే సొంత పార్టీ నేతలపై విమర్శలు చేశారు. తమ పార్టీ నేతలే ప్రత్యర్థి తో చేతులు కలిపారని ఆరోపించారు. అయినా సరే తానే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కానీ భారీ ఓట్ల తేడాతో ఓడిపోయారు. అప్పుడు కూడా అధినేత జగన్మోహన్ రెడ్డికి సొంత పార్టీ నేతలపై ఫిర్యాదు చేశారు. ఆయన పట్టించుకోలేదు. అయితే ఇటీవల నగిరి నియోజకవర్గంలో రెండు మండలాలు టిడిపి ఖాతాలో పడ్డాయి. వైసీపీ ఎంపీపీలపై అవిశ్వాసం పెట్టి టీడీపీ కైవసం చేసుకుంది. దీనిపై కూడా హై కమాండ్ కు ఫిర్యాదు చేశారు రోజా. సొంత పార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ జగన్ పట్టించుకోకపోయేసరికి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఇక రాజకీయాలు చేయడం వేస్ట్ అని.. వైసీపీలో కొనసాగడం కష్టమేనని తన అనుచరుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. మరి రోజా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి

# తెరపైకి మంత్రివర్గ ప్రక్షాళన

**విజయవాడ :** రాష్ట్ర రాజకీయాల్లో మంత్రివర్గ ప్రక్షాళన అంశం మళ్లీ చర్చకు వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండేళ్ల పాలన దిశగా అడుగులు వేస్తుండటంతో, ఈ సమయంలో మంత్రివర్గంలో మార్పులు ఉంటాయా లేదా అనే ఆసక్తి పార్టీ వర్గాల్లో పెరిగింది. చాలా మంది నేతలు ఈ అవకాశంపై ఆశలు పెట్టుకున్నారు. దాదాపు పది నుంచి పదిహేను మంది వరకు మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరిలో అనుభవజ్ఞులైన సీనియర్లతో పాటు తొలిసారి అవకాశం కోసం ఎదురుచూస్తున్న జూనియ ర్లు కూడా ఉన్నారు.కొద్ది నెలల క్రితమే మంత్రివర్గంలో మార్పులు జరుగుతాయన్న ప్రచారం జోరుగా సాగింది. కొందరు మంత్రుల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారన్న వార్తలు రావడంతో, వారిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఏర్పడింది. అయితే ఆ తర్వాత ఈ అంశం అనూహ్యంగా తెరమరుగైంది. అప్పటి నుంచి మంత్రివర్గ ప్రక్షాళనపై స్పష్టత రాకపోవడంతో నేతల్లో అయోమయం నెలకొంది.ఇప్పుడు మళ్లీ ఈ విషయం టిడిపి లో చర్చకు వస్తోంది. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం నుంచి దక్షిణాంధ్రలోని చిత్తూరు వరకు పలువురు కీలక నాయకులు మంత్రి పదవి కోసం ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు కొంతమంది ఎమ్మెల్సీలు కూడా ఈ రేసులో ఉన్నట్లు సమాచారం. పార్టీ కోసం కష్టపడ్డామని, తమకు అవకాశం ఇవ్వాలనే భావనతో వారు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.అయితే, ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి ఇప్పటివరకు పూర్తిగా దృష్టి పెట్టలేదన్న అభిప్రాయం ఉంది. అసలు ఈసారి మంత్రివర్గ ప్రక్షాళన ఉండకపోవచ్చన్న మాట కూడా పార్టీలో వినిపిస్తోంది. గతంలో 2014 నుంచి 2019 మధ్య కాలంలో ఒకసారి మాత్రమే చిన్నపాటి మార్పులు చేశారు. అప్పట్లో ఒకరిద్దరు మంత్రులను మార్చి మిగిలిన వారిని కొనసాగించారు. ఆ విధానమే ఇప్పుడు కూడా అనుసరించే అవకాశం ఉందని కొందరు నేతలు అంటున్నారు.వైసీపీ పాలనలో మొత్తం మంత్రివర్గాన్ని మార్చిన విధానం అప్పట్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఒకరిద్దరిని తప్ప మిగిలిన వారందరినీ తొలగించి కొత్తవారిని తీసుకోవడం వల్ల శాఖల పనితీరుపై ప్రభావం పడిందన్న విమర్శలు వచ్చాయి. అదే పరిస్థితి మళ్లీ రాకూడదన్న ఆలోచనతో చంద్రబాబు



వ్యవహరిస్తున్నారని పార్టీ వర్గాల అంచనా. ప్రస్తుతం ఒక మంత్రి పదవి ఖాళీగా ఉండగా, అవసరమైతే మరో రెండు లేదా మూడు స్థానాల్లో మాత్రమే మార్పులు చేసే అవకాశముందని చెబుతున్నారు. చివరికి ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి, కానీ ఆశావహుల ఎదురుచూపులు మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

## వాజ్ పేయి మార్గంలోనే ప్రధాని మోదీ పాలన

-మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ హౌసింగ్ బోర్డ్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడుతూ.. వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొని, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. "చాలామంది నన్ను స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబులలో ఎవరిని ఆదర్శంగా తీసుకుంటారని అడుగుతారు. కానీ ఒక మత్స్యకార గ్రామాన్ని అభివృద్ధి చేసిన సింగపూర్ ప్రధాని లీ క్వాన్ యూ, భారతదేశాన్ని సమైక్యంగా ముందుకు నడిపిన అటల్ బిహారీ వాజ్ పేయిలే నాకు స్ఫూర్తి" అని లోకేశ్ స్పష్టం చేశారు. సమాజంలో నైతిక విలువలు అంటే ఏంటో ఆచరణలో చూపిన గొప్ప వ్యక్తి వాజ్ పేయి అని, ఆయనకు రాజకీయంగా ప్రతిపక్షమే లేదని అన్నారు. చిన్న వయసులోనే కవిత్వానికి, దేశానికి తన జీవితాన్ని అంకితం చేసి, 18 ఏళ్లకే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన మహనీయుడని గుర్తు చేసుకున్నారు. వాజ్ పేయి మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని, తొలిసారి 13 రోజులకే మెజారిటీ లేకపోవడంతో నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేశారని, ఆ తర్వాత ఆయనకు తిరుగులేకుండా పోయిందని లోకేశ్ వివరించారు. దేశ భద్రత కోసం పోఖ్రాన్‌లో అణుపరీక్షలు నిర్వహించి, కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్ దురాక్రమణను సమర్థంగా తిప్పికొట్టిన ధీశాలి అని ప్రశంసించారు. ఓ వైపు దేశ భద్రత, మరోవైపు అభివృద్ధికి ఆయన పెద్దపీట వేశారని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి ద్వారా దేశంలో రహదారుల వ్యవస్థకు కొత్త రూపునిచ్చారని, చంద్రబాబు కోరిక మేరకు టెలికాం రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని, ఈనాడు మనం చూస్తున్న ఆధునిక విమానాశ్రయాలకు కూడా ఆయన సంస్కరణలే కారణమని అన్నారు. వాజ్ పేయికి, చంద్రబాబుకు మధ్య తండ్రీకొడుకుల అనుబంధం ఉండేదని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "ఆనాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఢిల్లీకి వెళితే, సొంత కొడుకు వచ్చినంతగా వాజ్ పేయి ఆనందపడేవారు. 1998లోనే ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడింది. ఈ రోజు హైదరాబాద్ అభివృద్ధి చెందిందంటే దానికి కారణం వాజ్ పేయినే. ఐఎస్‌బీ, బీమా నియంత్రణ సంస్థను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి, ఆఫ్రో-ఏషియన్ గేమ్స్‌కు నిధులు కేటాయించారు. అందుకే తెలుగు జాతి ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని లోకేశ్ ఉద్ఘాటించారు. వాజ్ పేయి చూపిన మార్గంలోనే ప్రధాని నరేంద్ర మోదీ పయనిస్తున్నారని, అందుకే ఏపీలో ఇప్పుడు డబుల్ ఇంజన్ కాదు, బుల్లెట్ ట్రైన్ వేగంతో ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. ఆర్థికంగా ఎదగడమే కాకుండా, నైతిక విలువలు కూడా ముఖ్యమని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువలపై బోధన ప్రారంభిస్తామని తెలిపారు. తన నియోజకవర్గం మంగళగిరిలో వాజ్ పేయి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, బీజేపీ నేత సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ప్రజల డిజిటిల్ హెల్త్ రికార్డులు

-మొదటిపేజీ తరువాయి

రిటైర్డ్ ఐఏఎస్ ఆర్తి అహుజా, సైటెస్ ఛైర్ పర్సన్ రిజ్వాన్ కొౌయిటా, కోస్లా ల్యాబ్స్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ నాదముని, గేట్స్ ఫౌండేషన్ జినోమిక్స్ అండ్ ఎపిడామిలజీ డైరెక్టర్ డాక్టర్ గగన్ దీప్ కాంగ్, పబ్లిక్ హెల్త్ నిపుణురాలు మార్గరెట్ ఎలిజిబెత్, ఢిల్లీ ఎయిమ్స్ ఎండోక్రినాలజీ విభాగాధిపతి డాక్టర్ నిఖిల్ టాండన్ అత్యుతన్నతస్థాయి నిపుణుల సలహా బందంలో ఉన్నారు. అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బందం సభ్యులు వర్చువల్ గా ఈ సమీక్షకు హజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..' 'వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా డబ్ల్యూహెచ్‌ఓ లాంటి సంస్థలు నిర్దేశించిన అంశాలను అమలు చేస్తున్నాం. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నాం. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశాం. రియల్ టైమ్ లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ప్రాజెక్టు పని చేస్తుంది. వివిధ అంశాల్లో ప్రజలకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుంది.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తాం"అని సీఎం చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా మేం ప్రయత్నాలు చేస్తున్నాం. ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉంది. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ ఫైనాన్సింగ్ రిఫారమ్స్ లాంటి కీలకమైన అంశాలపై దష్టి పెట్టాలి. వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలి. ఏపీలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నాం. వ్యాధుల బారిన పడి ఆ తర్వాత చికిత్స తీసుకోవడం కంటే..ముందుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ విధానాలపై దష్టి పెట్టాలి. ఏడాదిలోగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సిద్ధం చేస్తాం. స్క్రీనింగ్ లో టాప్ 10లో ఉన్న రోగాలను గుర్తించి విశ్లేషించేందుకు ప్రయత్నిస్తాం. ఇటీవల గిరిజన ప్రాంతాల విద్యార్థుల వ్యక్తిగత శుభ్రతను నేర్పేలా ఓ చిన్న కార్యక్రమం చేపట్టాం. వివిధ అంశాలకు ఆంధ్రప్రదేశ్ ఓ స్టార్టప్ ఏరియాగా ఉంటుంది. హెల్తీ,వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. నిపుణుల బందం విలువైన సలహాలను ఏపీలో అమలు చేస్తాం."అని ముఖ్యమంత్రి అన్నారు. సెంటర్ ఫర్ డిజిటల్ హెల్త్ కేర్ కేంద్రంగా ఏపీ తయారవుతోందని డాక్టర్ రిజ్వాన్ వెల్లడించారు. వైద్య విద్యార్థులు, నర్సుల లాంటి వారికి డిజిటల్ హెల్త్ కేర్ లో శిక్షణ అందించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ, రిస్క్ ఫ్యాక్టర్ ఎంత ఉందన్నది ప్రాథమికంగా గుర్తించాల్సి ఉంటుందని డాక్టర్ నిఖిల్ టాండన్ చెప్పారు. అన్ని వ్యాధులకు ఒకే రకమైన విధానాలను అనుసరించలేమని...ఈ మేరకు క్లినికల్ మేనేజ్మెంట్ అసెస్మెంట్ ద్వారా వేర్వేరు రకాలుగా వైద్యారోగ్య శాఖ చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేషన్ నుంచే హెల్త్ కేర్ సాధ్యం అవుతుందని డాక్టర్ నాగేశ్వర రెడ్డి అభిప్రాయపడ్డారు. ఫిట్ నెస్, హైజీన్ లాంటివి విద్యార్థుల దశ నుంచే ఈ తరహా హెల్త్ ఎడ్యుకేషన్ ను అమలు చేయాల్సి ఉంటుందని సూచించారు. రాష్ట్రంలో గ్లోబల్ స్థాయి ప్రమాణాలతో వైద్యారోగ్య నిపుణులు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి గేట్స్ ఫౌండేషన్ పనిచేస్తోందని .. ఆ సంస్థ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ అన్నారు. ప్రజారోగ్య పర్యవేక్షణ కోసం ఓ హెల్త్ సెక్రటేరియట్ ఏర్పాటు చేసుకుని పర్యవేక్షించేలా కార్యాచరణ రూపోందింస్తామని ఆమె స్పష్టం చేశారు.

**హెచ్చరిక ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజల దృష్టికి తీసుకువచ్చేది ఏమనగా, యూరేకా ఫోర్బ్స్ లిమిటెడ్ అనే సంస్థ, భారతదేశ చట్టాల ప్రకారం స్థాపించబడిన కంపెనీగా, చిరునామా: B1/B2, 701, 7వ అంతస్తు, మారథాన్ ఇన్నోవా, గణపత్రావు కడమ్ మార్గ్ సమీపంలో, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర 400013, క్రింది ట్రేడ్‌మార్కుల యొక్క యజమాని మరియు వినియోగదారుగా హక్కులు కలిగి ఉన్నదని ప్రకటిస్తుంది:

యూరేకా, ఫోర్బ్స్, యూరేకా ఫోర్బ్స్

EUREKA FORBES మరియు EUREKA FORBES Friends For Life

పైన పేర్కొన్న గుర్తులు ఆరోగ్యం, పరిశుభ్రత మరియు భద్రతపై దృష్టి సారించిన అనేక రకాల గృహోపకరణాలు మరియు వినియోగదారు మన్నికైన వస్తువుల విషయంలో ఉపయోగించబడుతున్నాయి. వీటిలో వాటర్ ప్యూరిఫయర్లు, వాక్యూమ్ క్లీనర్లు, ఎయిర్ ప్యూరిఫయర్లు మరియు వాటర్ సొల్యూషన్స్‌లో వంటివి ఉన్నాయి.

సాధారణ ప్రజలకు తెలియజేయబడేది ఏమనగా, యూరేకా ఫోర్బ్స్ లిమిటెడ్ పై పేర్కొన్న ట్రేడ్ మార్కులను ఏ మూడవ పక్షానికి వినియోగించేందుకు లైసెన్స్ ఇవ్వలేదు. ఆ మార్కులను అనధికారంగా ఉపయోగించడం యూరేకా ఫోర్బ్స్ లిమిటెడ్ కు చెందిన ట్రేడ్ మార్క్ హక్కుల ఉల్లంఘనగా మరియు/లేదా పాసింగ్ ఆఫ్‌గా పరిగణించబడుతుంది. ఇటువంటి అనధికార వినియోగానికి పాల్పడే మూడవ పక్షాలు సివిల్ మరియు క్రిమినల్ చట్టాల ప్రకారం బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇటువంటి స్వీకరణ/ఉపయోగంపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కును యూరేకా ఫోర్బ్స్ లిమిటెడ్ కలిగి ఉంది.

పై పేర్కొన్న ట్రేడ్ మార్కులు కలిగిన ఉత్పత్తులు, యూరేకా ఫోర్బ్స్ లిమిటెడ్ తయారు చేయనివి లేదా మార్కెట్ చేయనివిగా ఎవరైనా గమనించినట్లయితే, ఆ వినియోగానికి సంబంధించిన ఫోటోగ్రాఫిక్ ఆధారాలు మరియు సంబంధిత సంస్థ వివరాలతో సహా, క్రింద పేర్కొన్న చిరునామాకు సమాచారం అందించవలసిందిగా కోరడం జరుగుతుంది:

యూరేకా ఫోర్బ్స్ లిమిటెడ్
B1/B2, 701, 7వ అంతస్తు, మారథాన్ ఇన్నోవా, గణపత్రావు కడమ్ మార్గ్ సమీపంలో,
లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర 400013
ఈ-మెయిల్: compliance@eurekaforbes.com

# డోన్ లో ఇంధన పొదుపు వారోత్సవాలు ప్రారంభం





## ఇంధనం పొదుపు విషయంలో ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమలాకర్

**డోన్ ప్రజా జ్యోతి :** జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల సందరరేగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమలాకర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం నుండి పాత బస్టాండ్ గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి విద్యుత్ గురించి విద్యుత్ ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈనెల 14 నుండి 20 వరకు జరగనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను చేస్తారు.

ఈ సందరరేగా డోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమలాకర్ మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ రూపొందించిన జాతీయ ఇంధన వారోత్సవాలు ప్రస్తుతం మనం విద్యుత్ వృధా చేస్తే భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగిల్చిన వారమవుతామని తెలిపారు. ఇంధన ప్రాముఖ్యతను, ఆధార్ చేయవలసిన విధానాలను వివరించారు. ప్రతి ఒక్కరికి ఇంధనం పొదుపుపై అవగాహన తప్పనిసరిగా అని తెలిపారు. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి బల్బులను వాడదామని తద్వారా 60 శాతం పైగా విద్యుత్ ఆదా చేద్దామని పిలుపునిచ్చారు. నేటి సత్సంకల్పమే రేపటి వెలుగుల సహకారం అని పేర్కొన్నారు. విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా చేయవచ్చని సూచించారు. అంతేగాక కరెంటును ఆధార్ చేస్తే భావి తరాలకు భరోసా నిచ్చిన వారవుతామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను ద ృష్టిలో పెట్టుకొని విద్యుత్ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. ఇంధనం పొదుపు వల్ల డబ్బు ఆదా చేసుకోవచ్చు అన్నారు. ప్రధానంగా ఎలక్ట్రిసిటీ బొగ్గు డీజిల్ పెట్రోల్ విషయంలో ప్రత్యామ్నం ఆలోచించాలన్నారు. క్రమంగా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూనే సౌర శక్తిని వినియో ఓగించుకునేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ఇంటిపై సోలార్ పలకల ఏర్పాటుతో ఎవరికి వారే విద్యుత్ తయారు చేసుకొని తద్వారా ఎలక్ట్రిసిటీ వాడకాన్ని తగ్గించాలి అని అయన సూచించారు. ఏందన్నా ఓనరుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమలాకర్ తెలిపారు. దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ఇంధనం పొదుపు విషయంలో ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నాగేంద్ర, మధుసూదన్ రెడ్డి, మద్దిలేటి, ఏఈలు నాగేశ్వర్ రెడ్డి, శివ, జూనియర్ ఇంజనీర్లు నాగరాజు, కుషిధర్, విద్యుత్ ఉద్యోగులు, లైన్మెన్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ పసాద్ సారధ్యంలో...
# హిందూ స్మశానవాటికను అభివృద్ధి చేయడమే నా ప్రధాన ద్వేయం...!!

పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి)కితాబు...!!!

హిందూ స్మశాన వాటిక అభివ ృద్ధికి క ృషి..!

అర్హత కలిగిన వారికి నివేశన స్థలాల పంపిణీకి క ృషి..!

నేటి వరకు పెన్షన్ రాని వారికి పెన్షన్లు పంపిణీకి క ృషి..!

ఎమ్మెల్యే వసంత కృష? ప్రసాద్ సహకారంతో గ్రామాభివృద్ధికి క ృషి...!



పజ్జూరు వెంకటేశ్వరరావు(బుల్లి)

**జి.కొండూరు:( డిసెంబర్ 16, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన... తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ అలాగే టిడిపి గ్రామ పార్టీ మాజీ ప్రెసిడెంట్ పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) ని మంగళవారం" ప్రజా జ్యోతి విలేకరి "కలిసి... రానున్న పంచాయతీ ఎన్నికల గురించి అలాగే సర్పంచ్ పదవికి ఎవరు పోటీ చేస్తారని వివరణ కోరగా... ఈ సందరరేగా పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి)మాట్లాడుతూ... పార్టీ ఆదేశానుసారం సర్పంచ్ పదవి ఎవరికి ఇచ్చిన అందరం కలిసికట్టుగా....ఎన్నికల్లో పనిచేసి గ్రామ సర్పంచ్ పదవిని గెలిపించుకుంటామని తెలిపారు.అలాగే మాలో గ్రూపు రాజకీయాలు లేవని, "మేమంతా తెలుగుదేశం పార్టీ "గ్రూప్ అని, అలాగే శాసనసభ్యులు వసంత వెంకట క ృష? ప్రసాద్ కార్యకర్తలమని పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) తెలిపారు.ఒకవేళ ఎమ్మెల్యే వసంత వెంకట క ృష? ప్రసాద్, పార్టీ క్యాడర్ కలిసి సర్పంచ్ పదవికి నన్ను పోటీ చేయమని ఆదేశిస్తే... పార్టీ ఆదేశానుసారం తప్పకుండా పోటీ చేస్తానని,పజ్జూరు వెంకటేశ్వరరావు తెలిపారు.తాను గ్రామ సర్పంచ్ గా పదవి చేపడితే... మొదటిగా హిందూ స్మశాన వాటికను అభివ ృద్ధి పరిచి, మౌలిక వసతులు ఏర్పాటుకు, ఎమ్మెల్యే వసంత సహకారంతో... స్మశాన వాటికను అభివ ృద్ధి పరుస్తానన్నారు. అలాగే ఇప్పటికే ఎమ్మెల్యే వసంత గతంలో పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఉన్నారని, ఎవరైనా హర్హత కలిగిన లబ్ధిదారులు ఉంటే ఎమ్మెల్యే సహకారంతో ఇంటి స్థలాల పంపిణీకి క ృషి చేస్తానన్నారు.అలాగే అర్హత ఉండి నేటి వరకు పెన్షన్ పొందని వారికి ఎమ్మెల్యే వసంత ద ృష్టికి తీసుకెళ్లి,పెన్షన్ పంపిణీకి క ృషి జరుపుతానన్నారు.ఇప్పటికే శాసనసభ్యులు వసంత వెంకట క ృష? ప్రసాద్ జి.కొండూరు గ్రామ అభివ ృద్ధికి ఎంతో క ృషి చేశారన్నారు.ఈ సందరరేగానే టిడిపి యువ నాయకులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి)మాట్లాడుతూ. .... 2007వ సంవత్సరంలో ఒకటో వార్డుకి తెలుగుదేశం పార్టీ తరపున మా సోదరుడు సుందర్ రామ్ గెలుపొందారన్నారు. అలాగే తాను 2013 సంవత్సరంలో వార్డు మెంబర్ గా గెలుపొందడం జరిగిందన్నారు. నేను మొదట నుండి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి క ృషి చేస్తూ వచ్చానన్నారు.నా సొంత ఖర్చులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానన్నారు. ముఖ్యంగా నరసింహస్వామి గుడి వద్ద ఉన్న,గంగానమ్మ గుడికి వాటర్ పైపులైను అలాగే కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే 2016 సంవత్సరంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో బీసీ కాలనీకి, చెరువు బజార్ కి, నాగేంద్ర స్వామి పుట్ట సమీపాన, అలాగే గొల్లవానికుంటకు క ృష? జలాలను ట్యాంకర్ల ద్వారా తరలించి ప్రజల దాహార్తిని తీర్చడం జరిగిందన్నారు.అలాగే 2017 సంవత్సరంలో పంపు హౌస్ నుండి జి.కొండూరు చెరువుకి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని మళ్లించి రైతు పంట పొలాలకు నీరు అందించడం జరిగిందన్నారు. ఆనాడు అర్ధరాత్రి 12 అయిన పంపు మోటర్ ఆన్ చేసి రైతుల కోసం పనిచేయడం జరిగిందన్నారు.ఈ విధంగా మొదటి నుండి పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అలాగే మా తండ్రి పజ్జూరు రామస్వామి కల్లుగీత సొసైటీ అధ్యక్షులుగా పని చేయడమే కాకుండా, టిడిపి పార్టీకి ఎంతో దోహదపడ్డారన్నారు. గ్రామంలో నీతి- నిజాయితీగా పార్టీ అభివ ృద్ధికి క ృషి చేశానని ఉన్నది.....ఉన్నట్లుగా ముఖం మీద మాట్లాడటం నా అలవాటన్నారు. ఇప్పటికే గ్రామంలో ఎస్సీలు, ఎస్టీలు,బీసీలు, మైనార్టీలు,ఓసి లతో పాటు అన్ని వర్గాల ప్రజలు తనను సర్పంచు గా పోటీ చేయాలని కోరుతున్నారని, పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) తెలిపారు.గ్రామ మండల టిడిపి పార్టీ క్యాడర్ నాయకులు ఆదేశానుసారం అలాగే శాసనసభ్యులు వసంత వెంకట క ృష? ప్రసాద్ అనుమతితో ఆదేశాలతో... సర్పంచ్ పదవికి పోటీ చేయమని ఆదేశిస్తే తప్పకుండా పోటీ చేస్తానని పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి)తెలిపారు.

# గుంతకల్ డివిజన్ స్థాయి మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీలు ఘనంగా నిర్వహణ





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** గుంతకల్ డివిజన్ స్థాయి మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీలు ఈ రోజు పామిడి పట్టణంలోని టి.సి.జి.హెచ్.ఎస్ పాఠశాల ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీల్లో పామిడి, గుత్తి, పెద్దవడుగూరు, గుంతకల్, ఉరవకొండ, విడపనకల్, యాడికి, వజ్రకరూర్ మండలాల నుండి మొత్తం 8 జట్లు పాల్గొన్నాయి. మొత్తం 7 మ్యాచ్‌లు ఉత్సాహభరితంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి పామిడి మండల విద్యాశాఖ అధికారి జి. సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆతిథ్య పాఠశాల టి.సి.జి.ెహాచ్.ఎస్ పామిడి ప్రధానోపాధ్యాయులు కె. రామ్‌కుమార్ ప్రత్యేకంగా ఏ ర్పాట్లు చేశారు.ఈ పోటీలను గుంతకల్ డివిజన్ స మ న్వయకర్త శ్రీ ఎల్. నాగరాజు పీడీ, పామిడి మండల సమ న్వయకర్త కె. రామ్‌క ృష? పీడీ, ఎన్. నవీన్ పీడీతో పాటు మిగతా 7 మండలాల మండల సమన్వయకర్తలు మరియు మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షిం చారు.ఫైనల్ మ్యా చ్ విడపనకల్ మరియు వజ్రకరూర్ మండలాల మధ్య జరగ గా, ఉత్కంఠభరితమైన పోటీలో విడపనకల్ జట్టు విజేతగా నిలిచింది, వజ్రకరూర్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది.పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు భోజన సదుపాయాలను స్థానిక ప్రై వేట్ పాఠశాలల యాజమాన్యం సహకారం తో పామిడి చైతన్య పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి ఆధ్వర్యంలో అంది ంచారు. కప్‌లు మరియు మెడల్స్‌ను క ృష?వేణి పాఠశాల కరస్పాండెంట్ అనూరాధ స్పాన్సర్ చేశారు.విజేతలు మరియు రన్నర్స్‌కు నిర్వహించిన విజయోత్సవ (వాలెడిక్టరీ) కార్యక్రమంలో పై పేర్కొన్న గౌరవనీయులు పాల్గొని కప్‌లు మరియు మెడల్స్‌ను అందజేశారు.ఈ సందరరేగా ముఖ్య అతిథి మండల ఎంఈఓ- 2జి. సత్యనారాయణ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంపొందించుకోవాలని, అలాగే విద్యార్థులకు క్రీడల పట్ల ఆదర్శంగా నిలవాలని తెలిపారు.

# ఉచిత విత్తనల పంపిణీ కార్యక్రమంలో కోట్ల సూర్య



**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ మండలం కోట్రాయి గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో రైతులకు ప్రభుత్వ తరపున ఉచిత బుడ్డ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని రైతులకు విత్తనాలను అందజేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వము రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, నాణ్యమైన విత్తనాలు అందించడం ద్వారా పంట దిగుబడులు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు.

# ప్రజాభీష్టానికి అనుగుణంగా గ్రామాల విభజన.. ఎమ్మెల్యే వసంత..!!





**జి.కొండూరు:( డిసెంబర్ 16, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు వసంత వెంకట క ృష? ప్రసాద్ జి.కొండూరు మండలం వెల్లటూరు గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయితీ విభజనపై నిర్వహించి గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...పరిపాలనా సౌలభ్యం కోసమే గ్రామపంచాయితీల విభజనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రజాభీష్టానికి అనుగుణంగా గ్రామాల విభజన, విలీనం జరుగుతుందన్నారు. గ్రామ సభలో ప్రజల అభిప్రాయాల ప్రకారం విభజన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతున్నట్లు వెల్లడించారు. గ్రామంలో ప్రజల బహిరంగ ప్రజా ప్రయోజనాలు, గ్రామ భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకుని విభజన ప్రక్రియ జరుగుత ుందన్నారు. అలాగే కందులపాడు నుంచి వయా వెల్లటూరు మీదుగా గణపవరం వరకు విజయవాడ-విస్సన్నపేట బీటీ ప్రధాన రోడ్డు అభివ ృద్ధికి రూ.3.90 కోట్లు మంజూరు అయినట్లు స్పష్టం చేశారు. అతిత్వరలోనే టెండర్లు ప్రక్రియ పూర్తి కాగానే రోడ్డు అభివ ృద్ధి పనులు ప్రారంభిస్తారని అన్నారు. రహదారుల అభివ ృద్ధి చేసే క్రమంలో ఎక్కడా నిర్లక్ష్యం లేదన్నారు. నిధుల సౌలభ్యతను బట్టి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వసంత వెల్లడించారు.మైలవరం నియోజకవర్గంలో పి.ఆర్ రహదారుల అభివ ృద్ధికి రూ.11.42 కోట్లు మంజూరు అయినట్లు వెల్లడించారు. మైలవరం నుంచి చంద్రాల వరకు వయా వెల్వడం రోడ్డు అభివ ృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మరో రూ.6కోట్లతో చంద్రాల ఊరి బయట వరకు అభివ ృద్ధి చేస్తామని అన్నారు. వంతెనల అభివ ృద్ధిపై ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేసినట్లు వెల్లడించారు. గ్రామస్తులు పలు అభివ ృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాదుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** పామిడి పట్టణంలో పెన్నా నది ఒడ్డున ఉన్నటువంటి శని సాయిబాబా దేవాలయంలో గత పది రోజుల నుండి మాల ధరించిన అయ్యప్ప స్వాములకు మరియు శివ స్వాములకు మాల ధరించిన వారందరికీ గత సంవత్సరం మాదిరే ఈ సంవత్సరం కూడా భక్తాదుల దాతల ఆధ్వర్యంలో అన్నదాన చేస్తున్నామన్నారు అనంతరం సుబ్బు ఆచారి క ృష? వీరయ్య విష? మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి షిరిడి సాయిబాబా దేవాలయంలో ఒంటిగంట నుండి మూడు గంటల వరకు బిక్ష ఉంటుందన్నారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తాదులు పాల్గొన్నారు

## జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు





**ఆత్మకూరు ఆర్.సి ఇంచార్జ్, డిసెంబర్ 16,ప్రజా జ్యోతి న్యూస్ :**జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు డివిజనల్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు డివిజన్లోని పలు గ్రామాలలో వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా నేడు ఆత్మకూరు విద్యుత్ శాఖ కార్యాలయ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ చిన్న స్వామి నాయక్, ఏ ఈ లు ఇతర సిబ్బంది అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యుత్ పొదుపుగా వాడుకొని భావితరకు వెలుగునిద్దాం అనే నినాదంతో వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ పలు జాగ్రత్తలు సూచించారు.పలు ప్రాంతాలలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి కరపత్రాలను పంచి విద్యుత్ వినియోగం పై అవగాహన కల్పిస్తూ పొదుపుగా వాడుకోవాలని సూచనలు చేశారు.

## ఘనంగా దివంగత భూమా శోభా నాగిరెడ్డి 57వ జయంతి వేడుకలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 16 :** మాజీ ఎమ్మెల్యే దివంగత భూమా శోభ నాగిరెడ్డి 57 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని ఆలమూరు గ్రామంలో మిత్రమా సేవా సమితి ఆధ్వర్యంలో భూమా అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జన సైనికులు దివంగత భూమాశోభా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిత్రమా సేవాసమితి అధ్యక్షులు గోవిందరెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి మనిషి పరుగుల పయనం చేస్తున్నారు. ప్రతి పౌరుడు సమాజ సేవ కోసం తన వంతు కృషిగా కాస్తయినా సమయం కేటాయించాలని కోరారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తమదైన శైలిలో భూమా దంపతులు అలుపెరుగని రాజకీయ నేతలగా ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచారని అలాంటి మహా నేతలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ శ్రేయస్సు కోసం తన తోటి వారి కోసం నిస్వార్థంగా పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులుబుడ్డా శెట్టి అంజి ,పత్తి శివకుమార్ , కరీముల్లా , గంప ఓబులేష్, అంగటి భాష తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాత విధులే పోలీస్ ప్రతిష్ఠకు ఆధారం : జిల్లా ఎస్పీ




**బాపట్ల డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పోలీస్ ఉద్యోగం కేవలం ఉపాధి మాత్రమే కాకుండా ప్రజల భద్రతకు అంకితమైన బాధ్యతాయుతమైన సేవ అని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ అన్నారు. యువ గళం కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకోనున్న ఎస్‌సీటీపీసీ అభ్యర్థులను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వేలాది మంది పాల్గొన్న కఠినమైన పోటీ పరీక్షల్లో విజయం సాధించి కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం గర్వకారణమని, ఈ విజయానికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. విధుల్లోకి ప్రవేశించిన తర్వాత సమాజం పట్ల మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.శిక్షణ సమయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా అందిపుచ్చుకొని, విధుల్లో ప్రజల నమ్మకాన్ని పొందేలా, నేరస్తులకు హెచ్చరికగా, సమాజానికి భరోసాగా నిలవాలని సూచించారు. ధైర్యంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, ఎస్‌బీ సీఐ జి. నారాయణ, అడ్మిన్ ఆర్‌ఐ షేక్ మౌలుద్దీన్‌తో పాటు పోలీస్ అధికారులు, ఎంపికైన అభ్యర్థులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే వసంత...!!








**జి.కొండూరు:( డిసెంబర్ 16, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారం కుంటముక్కల గ్రామంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం (బాలికలు) గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నే మైలవరం ఎమ్మెల్యే వసంత విద్యార్థినులతో సరదాగా గడిపారు. తల్లికి వందనం పథకం అందరికీ వర్తింప చేసారా అని ప్రశ్నించారు. అందరికీ ఈ పథకం కింద సొమ్ము జమ చేసినట్లు వారు తిరిగి సమాధానం ఇచ్చారు. ఇక్కడ భోజనం బాగుంటుందా వారానికి ఎన్నిసార్లు నాన్ వెజ్ భోజనం పెడుతున్నారు..ప్రతిరోజు గుడ్డు ఇస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. భోజనం నాణ్యతతో రుచిగా, శుచిగా ఉంటుందని విద్యార్థినులు సమాధానం చెప్పారు.అలాగే ఇంకా ఇక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించ గా...విద్యార్థినులు సమస్యలు ఏమీ లేవని చెప్పడంతో అబద్ధం చెబుతున్నారంటూ బాలికలతో మాట కలిపారు. కాలక్రమంతో పాటు ఇటీవల బుడమేరు వరదకు వసతి భవనం శిథిలమవ్వడంతో విద్యార్థినులు తరగతి గదుల్లోనే నిద్రించడం తెలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చలించారు. వారి సమస్యలు తానే చెప్పి వారంలోగా సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థినుల కోరికపై స్వయంగా సెల్ఫీలు తీశారు. దీన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి గారికి పంపి ఇక్కడి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెల్లడించారు.ప్రైవేట్ స్కూళ్ళ కంటే ప్రభుత్వ స్కూళ్ళేం తక్కువ కాదంటూ విద్యార్థినులతో మాటామంతీ కలిపారు. తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రభుత్వ స్కూల్లోనే చదివామంటూ పేర్కొన్నారు.ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆకస్మిక రాకతో గురుకుల పాఠశాల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ వారి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# సైదాపురం మండలంను నెల్లూరు జిల్లాలోని ఉంచాలంటూ JAC డిమాండ్






**డిసెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** మహా రాజ రాజశ్రీ గౌరవ నీయులు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ గారి దివ్య సముఖమునకు సైదాపురం మండల ఉమ్మడి కార్యాచరణ కమిటీ సైదాపురం మండల ప్రజల తరుపున నమస్కరించి వ్రాసుకున్న మనవి/ వినతి పత్రంవిషయం:- సైదాపురం మండలంను నెల్లూరు జిల్లాలో కొనసాగించాలని కోరుతూ..

అయ్యా! నెల్లూరు జిల్లా తో సైదాపురం, రాపూరు, కలువాయి మండలాల ప్రజలు బాంధవ్యం విడదీయరానిదని ప్రభుత్వానికి తెలిసిన విషయము. సైదాపురం , రాపూరు, కలువాయి ల నుండి నెల్లూరు జిల్లా కేంద్రం కు రాకపోకలు 60 కిలో మీటర్ల దూరం తో ప్రజలకు నెల్లూరు జిల్లా కేంద్రం లో పనులు చేసుకోవడం సులువుగా ఉంది. ఒక్కప్పుడు రాపూరు నియోజకవర్గం కింద రాపూరు, సైదాపురం, కలువాయి, పొదలకూరు, నెల్లూరు రూరల్ ప్రాంతాలు కలిసి ఉండేవని అప్పటి పరిపాలన సౌలభ్యం ఎంతో బాగుండేదని రాపూరు ను తీసేసి వెంకటగిరి నియోజకవర్గం రావటం 2019 లో వచ్చిన వైకాపా పాలనలో జిల్లా విభజన చేసిన విధానం ఆనాడు సైదాపురం, రాపూరు, కలువాయి మండలాల కోసం నాడు ప్రజలు సమైక్యం గా పోరాడి సాధించుకున్న నెల్లూరు జిల్లా లో ఉండి పోయామని ప్రభుత్వం కు తెలిసిన విషయము. అలాంటిది సైదాపురం ను నెల్లూరు జిల్లా లో ఉండటం వల్ల నిత్యం వందలాదిమంది ప్రజలు రోజువారీ కార్మికులు వికలాంగులు వివిధ సమస్యలు పై అధికారులు దగ్గరకు వెళ్లి చెప్పుకోవడం ఎంతో సులువు గా ఉండగా,దాన్ని ఎంతో దూరంగా ఉన్నా తిరుపతి జిల్లా లో కలపడం మూలంగా ప్రజలు తీవ్రంగా కార్మికులు ,దినసరి కూలీలు,వికలాంగులు తిరుపతి జిల్లా కేంద్రం కు వెళ్లాంటే ఒక రోజు కు పై గా సమయం వృథా తో పాటు వ్యయ ప్రయాసలు గురి కావాల్సి వస్తుంది. పెంచలకోన, కండలేరు డ్యామ్ , మైనింగ్ పరిశ్రమ పై కన్ను పడి ఎక్కడో దూరాన 160 కిలోమీటర్ల కు పైగా దూరం లో ఉన్న తిరుపతి జిల్లా లో కలపాలన్న కూటమి ప్రభుత్వ క్యాబినెట్ కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజల్లో తీవ్రవ్యతిరేకత నిరాశతో వున్నారు. కార్మికులు, పేదలు,విద్యార్థులు.ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు తిరుపతి జిల్లా కేంద్రం కు వెళ్ళా లాంటే ఎంతో కష్టం తో కూడుకున్నదొ ప్రజలు పడే బాధలను ప్రభుత్వం కు కానరావడం లేదని ప్రజల లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి సైదాపురం, రాపూరు, కలువాయి మండలాలను నెల్లూరు జిల్లా లో కొనసాగించాలని, ఉమ్మడి ఐక్య కార్యచరణ కమిటీ సైదాపురం మండలం తరుపున ప్రభుత్వాని కోరుతున్నాము. సదరు వినతి పత్రాన్ని ప్రభుత్వానికి సిఫారసు చేయవలసినదిగా కోరుకుంటున్నాము. కావున శ్రీ కామందుల వారు మా మీద దయవుంచి సైదాపురం, రాపూరు, కలువాయి మండలాలను నెల్లూరు జిల్లాలో కొనసాగించాలని, తిరుపతి జిల్లలో ఈ మూడు మండలాలను కలపాలన్న ప్రతిపాదన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నామని బహిరంగ ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ ను అన్ని వర్గాల కార్మిక పీడిత కర్షకులు ప్రజల తరుపున ఉమ్మడి ఐక్య కార్యచరణ కమిటీ (%జీ.ూ.జ%) గా కూటమి ప్రభుత్వం కు విన్నవించుకుంటున్నాము.

.పోలయ్యఉమ్మడి ఐక్య కార్యచరణ కమిటీ కన్వీనరు%ూం% :9490331060, గంగాధర్ ఉమ్మడి ఐక్య కార్యచరణ కమిటీ కో-కన్వీనరు, .షఫీఉమ్మడి ఐక్య కార్యచరణ కమిటీ ( కో-కన్వీనరు మరియు ఉమ్మడి ఐక్య కార్యచరణ కమిటీ ( సభ్యులు.

## నెల్లూరు జిల్లాలో యూరియా లభ్యతపై జిల్లా అధికారులు ప్రకటన



**డిసెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**నెల్లూరు జిల్లాకు రబీ 2025-26 గాను అన్ని పంటలకు అవసరమైన 94383 మెట్రిక్ టన్నులు యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక చేయడమైనది.01.10.2025 నాటికి 3593 మెట్రిక్ టన్నులు జిల్లాలో ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. 01.10.2025 నుండి 31.12.2025 వరకు నెల్లూరు జిల్లాలో 52902 మెట్రిక్ టన్నులు అవసరము కాగా ఇప్పటికే 48700 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా సమృద్ధిగా జరిగి, రైతులకు అందుబాటులో ఉంచబడినది. మరియు ఈ డిసెంబర్ ఆఖరికి ఇంకనూ 9000 మెట్రిక్ టన్నులు జిల్లాకి రానున్నది.01.10.2025 నుండి 10.12.2025 వరకు జిల్లాలో మొత్తం 35892 మెట్రిక్ టన్నులు యూరియా విక్రయించడం జరిగింది.11.12.2025 నాటి నుండి 31.12.2025 వరకు 19000 మెట్రిక్ టన్నులు యూరియా అవసరము కాగా ప్రస్తుతం 16612 మెట్రిక్ టన్నులు యూరియా ను కోపరేటివ్ సొసైటీలలో, ఆర్ఎస్కెలలో , మార్క్ ఫెడ్ గోడౌన్లో, రిటైల్ హోల్సేల్ మరియు కంపెనీ గూడౌన్లలో అవసరం కంటే నిల్వలు అధికంగా అందుబాటులో ఉన్నందున జిల్లాలో ఎరువుల కొరత లేదని రైతు సోదరులకు తెలియజేయడమైనది.

దేశీయంగా అన్ని ఎరువుల కర్మాగారాలు సక్రమంగా ఉత్పత్తి చేస్తున్నాయి. విదేశాల నుండి దిగుమతులు కూడా సంతృప్తికరంగా ఉన్నందున రాబోయే పంటకాలంలో కూడా యూరియా కొరత ఉండదని రైతులు నమ్మకంగా వ్యవసాయ కార్యక్రమాలు కొనసాగించవచ్చును.సాంకేతికంగా అభివృద్ధి చేసిన నానో యూరియా మరియు నానో డి.ఎ.పి ఎరువులు సాంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నానో ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. కావున రైతులుఎరువులను కొనుగోలు చేయునప్పుడు బస్తాపై ముద్రించిన ఎం.ఆర్.పీ ధరను పరిశీలించాలి. నిర్ణీత ధర కంటే అధికంగా చెల్లించరాదు.

తప్పనిసరిగా డీలర్ నుండి రసీదు పొందాలి.

**డీలర్లకు హెచ్చరిక:**ఎవరైనా డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎం.ఆర్.పీ ధరలకు మించి విక్రయించినా, లేదా ఎరువులను మళ్లింపునకు పాల్పడిన పక్షంలో వారి లైసెన్సులు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం %-% 1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును.

ఈ విషయాన్ని నెల్లూరు జిల్లా వ్యవసాయ అధికారి, %ూ%. సత్యవాణి గారు తెలియజేచినారు.

# పదవీబాధ్యతలు చేపట్టి మూడు నెలలు పూర్తయిన సందర్భంగా పాత్రికేయులతో కలెక్టర్ హిమాన్షుశుక్ల ఇష్టాగోష్టి

**నెల్లూరు, డిసెంబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** జిల్లాలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, తూర్పు ప్రాంతంతో సమానంగా పశ్చిమ మెట్ట ప్రాంత సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌గా పదవీబాధ్యతలు చేపట్టి మూడు నెలలు పూర్తయిన సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పాత్రికేయులతో కలెక్టర్ హిమాన్షుశుక్ల ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జిల్లా అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ పాత్రికేయులకు వివరించారు.

**పరిశ్రమల ఏర్పాటుపై ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నాం**

జిల్లాలో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియపై ప్రధానంగా దృష్టి సారించినట్లు కలెక్టర్ చెప్పారు. నెల్లూరు జిల్లా దక్షిణ ప్రాంతంతో సమానంగా పశ్చిమ మెట్ట ప్రాంతాలను కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్నది తన ప్రధాన సంకల్పంగా కలెక్టర్ వివరించారు. ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట ప్రాంతాల్లో కూడా పరిశ్రమలు స్థాపించేందుకు పలువురు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే 11 పెద్ద కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయని, ఆరు కంపెనీల కోసం భూసేకరణ జరుగుతుందన్నారు. మరో 5 కంపెనీల కోసం భూములు చూస్తున్నట్లు చెప్పారు. జలదంకి, దుత్తలూరులో కొన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు చేపట్టామన్నారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) ప్రాజెక్టు కోసం 6వేల ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉండగా, 3200 ఎకరాలను సేకరించినట్లు చెప్పారు. మరో 2800 ఎకరాలు కూడా సిద్ధం చేశామని, ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అన్ని అనుకూలిస్తే 2027 ఫిబ్రవరిలో బిపిసిఎల్ ప్రాజెక్టు భూమిపూజ సన్నాహాలు చేసి జిల్లా ప్రజలకు శుభవార్త అందిస్తామన్నారు. ఇండోసోల్ పరిశ్రమకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని, ఈ ప్రాజెక్టు కూడా కొలిక్కి వచ్చిందన్నారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు ఆయా ప్రాంతాల ప్రజల అభివృద్ధిని కూడా దృష్టిలో పెట్టుకొని పరోక్షంగా ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చెప్పారు.

30 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఇఫ్కో కిసాన్‌సెజ్‌కు భూములను కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మొత్తం 2772 ఎకరాల్లో 1600 ఎకరాలను ఇఫ్కో సంస్థ అభివృద్ధి చేయనుండగా, 120 ఎకరాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. రాబోయే రెండేళ్లలో భూమిని అభివృద్ధి చేసి కార్యకలాపాలు ప్రారంభించేలా లక్ష్యాలు నిర్దేశించినట్లు చెప్పారు. రామాయపట్నం పోర్టు, ఇండోసోల్, బిపిసిఎల్ పరిశ్రమల ఏర్పాటుతో కావలి నియోజకవర్గం ఒక ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందనుందని కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఒక ప్లాన్‌ను తయారుచేసి ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. కోవూరు చక్కెర కర్మాగారాన్ని ఎపిఐఐసికి అప్పగించి పరిశ్రమల స్థాపనకు కృషిచేస్తామన్నారు. రైతులకు, ఉద్యోగులకు సంతృప్తికరమైన పరిహారం అందించి, ఆ ప్రాంతంలో పర్యావరణ హితమైన పరిశ్రమల ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కలెక్టర్ వివరించారు. నెల్లూరుసిటీలో కూడా బ్యాంకింగ్, ఫైనాన్సింగ్ రంగాలను అభివృద్ధి చేస్తూ, ఇక్కడే యువతకు ఐటి తరహా ఉద్యోగాలు కల్పించేందుకు ఉన్నతరంగాల్లో స్థిరపడిన పలువురు పారిశ్రామిక వేత్తలతో మాట్లాడుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించనున్నట్లు చెప్పారు.

**వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి**

జిల్లాలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. డెల్టాను ఆధునీకరణకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా ఇతర వాణిజ్య పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తామన్నారు. ప్రతి గ్రామంలో నైపుణ్యాభివృద్ధితో, సరికొత్త విధానాలతో పంటలను సాగు చేసే ఒక చాంపియన్ ఫార్మర్‌ను ఎంపిక చేసి, ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**గ్రీవెన్స్ పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశాం**

జిల్లాలో ప్రతి సోమవారం పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందించే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు కలెక్టర్ చెప్పారు. ప్రతి అర్జీని కూడా పరిష్కరించేత వరకు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. పరిష్కరించిన అర్జీలపై కూడా అర్జీదారుల అభిప్రాయం తెలుసుకుంటున్నామని, ఇందుకోసం కలెక్టరేట్‌లో ఆడిట్ టీంలు పనిచేస్తున్నట్లు చెప్పారు.
త్వరలోనే వన్ విలేజ్...వన్ మంత్... 4 విజిట్స్ కార్యక్రమాన్ని అమలుచేస్తాంప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా త్వరలోనే ఒక గ్రామం...ఒక నెల కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఒక నెలలో ఒక గ్రామంలో నాలుగుసార్లు అధికారులే నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను ఒకటికి రెండుసార్లు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తారని చెప్పారు. కనీసం ఆ గ్రామంలో 50శాతం సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలుచేయన న్నట్లు చెప్పారు. పర్యాటకంగా కూడా జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. మైపాడుబీచ్‌ను పర్యాటకులు ఆకర్షించేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఉదయగిరి కోటను కూడా వారసత్వ సంపదగా అభివృద్ధి చేస్తామన్నారు. పారిశ్రామిక ప్రగతితో జిల్లా ఆర్థిక పరిపుష్టికి బాటలు వేస్తూ, అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

# బహుజనుల భూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయాలి

## శివరామకృష్ణ డిమాండ్



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 16 :** గుడిబండ :మండలంలోని ఎస్.రాయపురం, తిమ్మలాపూర్, గుడిబండ గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలపై బాధితులతో కలిసి హైకోర్టు అడ్వకేట్, బహుజన చైతన్య వేదిక ప్రతినిధి శివరామకృష్ణ గుడిబండ ఎమ్మార్వో శ్రీధర్‌ను కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద బహుజనులు ఎన్నో సంవత్సరాలుగా భూ సమస్యల పరిష్కారానికి మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మార్వో వెంటనే రికార్డులు పరిశీలించి సంబంధిత వీఆర్వోలకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ, మండల స్థాయిలో మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా బహుజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కమిషన్ ద్వారా భూ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, పేద బహుజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ మండల బహుజన చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి తులసీరామ్, మండల మీడియా ఇంచార్జ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత భూమా శోభ నాగిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భూమా కుటుంబీకులు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 16 :** దివంగత నేత భూమా శోభా నాగిరెడ్డి 57వ జయంతి సందర్భంగా అలాగే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ ముద్దుల కొడుకు భూమా వీర నాగిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా, భూమా ఘాట్ కి వెళ్లి భూమా శోభ నాగిరెడ్డి దంపతుల చిత్రపటాలకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు, టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తదితరులు నివాళులర్పించడం జరిగింది.అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలో నూతనంగా నిర్మించిన 50 పడకల హాస్పిటల్ ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించడం జరిగింది. ఆళ్లగడ్డ ప్రజలందరూ ఈ హాస్పిటల్ ని వినియోగించుకోవాలని అలాగే త్వరలోనే ఆళ్లగడ్డకు డ్రామాఅలాగే త్వరలోనే ఆళ్లగడ్డకు ట్రామా సెంటర్ కూడా సెంటర్ కూడా తీసుకొని వస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె హాస్పటల్ అంతా పరిశీలించి, అనంతరం ఏర్పాటుచేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పాల్గొనడం జరిగింది.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ భూమా శోభనాగిరెడ్డి అంటే రెండు రాష్ట్రాల్లో తెలియని వారంటూ ఎవరూ లేరని, వారి చేసిన సేవలు మమ్మల్ని ఈరోజు ప్రజలందరూ తల్లిదండ్రులు లేని లోటు లేకుండా చూసుకుంటున్నారని, మీరందరూ మాపై ఉంచుకున్న అభిమానము మమ్మల్ని దగ్గరుండి మరి ముందుకు నడిపించిన ఆళ్లగడ్డ తాలూకా ప్రజలందరికీ, కార్యకర్తలకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ఎన్ని జన్మలెత్తినా కూడా మీ రుణం తీర్చుకోలేనని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది.

# పదవ తరగతి విద్యార్థులకు జీవశాస్త్ర పుస్తకం పంపిణీ



**చింతకొమ్మదిన్నె, ప్రజాజ్యోతి డిసెంబర్ 16 :** చింతకొమ్మదిన్నె మండలం ఆజాద్ నగర్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ఆసక్తితో, ఇష్టపడి చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మహమ్మద్ మునీం ఆకాంక్షించారు.ఆయన ఆజాద్ నగర్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల కోసం తాను స్వయంగా రూపొందించిన జీవశాస్త్రంలోని ముఖ్యమైన పాఠాలు, ప్రశ్నలు, లఘు ప్రశ్నలతో కూడిన ప్రత్యేక పుస్తకాన్ని తయారుచేసి, తోటి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. దీనివల్ల విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్తార్ ఫైజి, ఖాదర్ రామకృష్ణంరాజు, షీలా, షహీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం సదస్సుకు హాజరైన జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 16 :** విజయవాడలో లెమన్ హొటల్ నందు బీసీ సదస్సులో బోడే రామచంద్రయ్య యాదవ్ బీసీవై పార్టీ అధ్యక్షులు, అధినేత పిలుపుమేరకు నంద్యాల జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఇంటి వెంకటసుబ్బయ్య యాదవ్ వారితోపాటు ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష, బండారు నాగేశ్వరరావు హోమియోపతి డాక్టర్ జి వెంకట నరసయ్య బీసీ సంఘం ఉపాధ్యక్షుడు వెలుగోడు బీసీ సంఘం అధ్యక్షుడు రఘు రాముడు తదితరులు రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కొరకు సమావేశ కార్యక్రమంలో లోపాల్గొనడం జరిగింది.

# నూతన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 16 :** ఆళ్లగడ్డ పట్టణం లోని శోభమ్మ కాలనీలో 55 లక్షల రూపాయలతో రెండు సిసి రోడ్ల ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ అంటే అభివృద్ధి గడ్డగా తీర్చిదిద్దానని ఆళ్లగడ్డ తాలూకాలో ఎక్కడ కూడా ఏ సమస్యలు లేకుండా చూసుకుంటానని ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ఆళ్లగడ్డ తాలూకాలో ఇంకా కొన్ని నూతన రోడ్లను శాంక్షన్ చేయడం జరిగిందని అవి కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలియజేశారు.

# రామాయణహట్టి గ్రామానికి తక్షణమే స్టార్ రహదారి మంజూరు చేయాలని ప్రజల విజ్ఞప్తి





**గుడిబండ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 16 :** గుడిబండ :మండలంలోని జమ్మలబండ పంచాయతీ పరిధిలోని రామాయణహట్టి గ్రామ ప్రజలు తమ గ్రామానికి తక్షణమే స్టార్ రహదారి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గ్రామంలో సుమారు నూటయాభై ఇల్లు ఉండగా, విద్యార్థులు, గర్భిణులు, వృద్ధులు వంటి వారు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లే మార్గం లేకపోవడం వల్ల గర్భిణులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు సురక్షితమైన దారి లేకపోవడం వల్ల చదువుపై ప్రభావం పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటివరకు అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆరోపించారు.ఈ నేపథ్యంలో నియోజకవర్గ శాసనసభ్యునికి వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు, తక్షణమే స్టార్ రహదారి మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరుతున్నారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.





**గుత్తి డిసెంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్నూల్ రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద గాంధీ సర్కిల్ లో ఇడ్లి తోపుడు బండ్లు ను శీనా గారి టిపిన్ సెంటర్ బండిని గుర్తుతెలియని దుండగలు నిప్పు పెట్టిన విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి గారు మరియు వైస్సార్సీపీ నాయకులు ఇడ్లి శీనా గారిని కలిసి పరామర్శించి ఆర్థికసహాయం అందించటం జరిగింది.

## హ్యాండ్‌బాల్ పోటీలకు కే.ఎల్.ఎం విద్యార్థిని ఎంపిక



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 16 :** చింతకొమ్మదిన్నె మండలంలోని కే.ఎల్.ఎం కళాశాలకు చెందిన విద్యార్థిని అంతర విశ్వవిద్యాలయ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికై కళాశాలకు గర్వకారణంగా నిలిచింది.కే.ఎల్.ఎం కళాశాలలో ఈసీఈ విభాగంలో నాలుగో సంవత్సరం చదువుతున్న పి. విహిత, ఇటీవల జేఎన్‌టీయూ అనంతపురం పరిధిలోని వివిధ కళాశాలల మధ్య నిర్వహించిన హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభను కనబరిచారు. ఆమె ప్రతిభను గుర్తించిన ఎంపిక కమిటీ, జేఎన్‌టీయూ అనంతపురం యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ జట్టులో ఆమెకు స్థానం కల్పించింది.మార్చి 2026లో కేరళ రాష్ట్రం కొట్టాయం లోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించనున్న అంతర విశ్వవిద్యాలయ హ్యాండ్‌బాల్ పోటీల్లో పి. విహిత, జేఎన్‌టీయూ అనంతపురం జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రాజేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రత్నమ్మలు పి. విహితను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## నియామక పత్రాల పంపిణీ వేడుకకు భద్రతపై ప్రత్యేక దృష్టి

### మంగళగిరిలో ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ



**గుంటూరు డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో జరగనున్న కానిస్టేబుల్ అభ్యర్థుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు గుంటూరు జిల్లా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ స్వయంగా కార్యక్రమ ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రవేశం, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ అధికారులకు సూచించారు. అభ్యర్థులను క్రమబద్ధంగా లోపలికి అనుమతించే విధానాన్ని అమలు చేయాలని, గుర్తింపు ధ్రువీకరణ అనంతరమే సభా ప్రాంగణంలోకి ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. భద్రతా పర్యవేక్షణలో భాగంగా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ, సీసీ కెమెరాలు, డ్రోన్ నిఘా ద్వారా సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. వాహనాల రాకపోకలపై ముందస్తు సమాచారం అందిస్తూ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమం ముగిసే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా అదనపు ఎస్పీలు, ప్రత్యేక శాఖల అధికారులు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## 1.26 లక్షల విలువ చేసే ఎరువులు అమ్మకాలు నిలుపుదల:ఏవో శివ శంకర్



**ఎమ్మిగనూరు డిసెంబర్ 16 (ప్ర జా జ్యోతి):** పట్టణంలో పలు ఎ రువుల దుకాణం తనిఖీల్లో భా గంగా అంబేద్కర్ సర్కిల్ లో ఉ న్న మహాలక్ష్మి ట్రేడర్స్ లో 1.26 లక్షలు విలువలు చేసే ఎ రువులు సీజ్ చేసిన వ్యవసాయ సంచాలకులు ఏవో శివశంకర్. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ "O" ఫామ్ ఇన్స్లూ డిం గ్ చేయకుండా బిజినెస్ చేస్తు నందుకు అమ్మ కాలు నిలుపుదల చేయడ మయినది మరియు గోడౌన్ నందు ఎక్స్పైర్డ్ అయిన పురుగు మందులను పరిశీలించి వాటిని వెంటనే డిస్పోస్ చేయాలని వాటిని రైతులకు విక్రయించ కూడదని ఆదేశించడమైనది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి నరసిం హులు పాల్గొన్నారు.

## చింతకొమ్మదిన్నెలో హిందూ సమ్మేళనం కరపత్రాల విడుదల





**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 16 :** చింతకొమ్మదిన్నె మండలం మూలంక వద్ద వెలసిన స్థానిక గంగమ్మ ఆలయం లో హిందూ సమ్మేళనం కరపత్రాల విడుదల కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మాతానందగిరి స్వాము ల వారు గంగమ్మకు హారతి సమర్పించి, ఈ నెల 25వ తేదీ (గురువారం) చింతకొమ్మదిన్నె కొట్లోని శివాలయంలో నిర్వ హించనున్న హిందూ సమ్మేళనం కరపత్రాలను స్వామీజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, చింతకొమ్మదిన్నె ప్రాంతంలోని హిందూ బంధువులందరూ హిందూ సమ్మేళనంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షుడు దుగ్గిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, డిసెంబర్ 25వ తేదీ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమయ్యే హిందూ సమ్మేళనం మధ్యాహ్నం 12.30 గంటలకు భోజన కార్యక్రమంతో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చెక్కభజన, కోలాటం, విద్యార్థుల చేత భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మాతానందగిరి స్వాముల వారు, ప్రత్యేక అతిథిగా వెయ్యినూతలకోన వ్యవస్థాపకులు శ్రీ వెంకటపతి రాయల్ గారు హాజరుకానున్నారు. ముఖ్య వక్తగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం జిల్లా సర్ సంఘచాలక్ శ్రీ కొవ్వూరు రామసుబ్బారెడ్డి గారు, యోగివేమన విశ్వవిద్యాలయం శారీరక విద్య విభాగాధిపతి పాల్గొననున్నారు.అదేవిధంగా రామేశ్వరం నుండి తెచ్చిన 22 పవిత్ర బావుల జలాలు మరియు గం గాజలంతో స్వామీజీలు భక్తులను పవిత్రులుగా ఆశీర్వదిం చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హిం దూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు గజ్జల సుబ్బారెడ్డి, విజయ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, విజయ్ ప్రశాం త్ రెడ్డి, జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భద్రతే లక్ష్యంగా అటల్ జీవితం

### – మంత్రి కొలుసు పార్థసారథి



**బాపట్ల డిసెంబర్ 16 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి :** దేశ సార్వభౌమత్వం, భద్రత, అభివృద్ధి అనే మూడు లక్ష్యాలతోనే దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి తన రాజకీయ జీవితాన్ని అంకితం చేశారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న అటల్–మోదీ సుపరిపాలన బస్సు యాత్ర' మంగళవారం బాపట్ల జిల్లాకు చేరుకున్న సందర్భంగా, పట్టణంలోని జాతీయ రహదారి కూడలిలో ఏర్పాటు చేసిన అటల్ కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాజ్‌పేయి ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, నైతిక విలువలతో రాజకీయాలు చేసిన అరుదైన నేత అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం అణు పరీక్షలను ధైర్యంగా నిర్వహించి, అంతర్జాతీయ ఒత్తిడులను లెక్కచేయకుండా భారతదేశాన్ని అణు శక్తిగా నిలబెట్టిన ఘనత ఆయనదేనన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిన నాయకుడిగా వాజ్‌పేయి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. దేశ ఆర్థిక పురోగతికి జాతీయ రహ దా రు లు కీలకమని గుర్తించి, మౌలిక వసతుల అభివృద్ధికి పునాది వేసిన దూరదృష్టి గల ప్రధాని అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ జాతీయ రహదారుల అభివృద్ధికి ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారని గుర్తుచేశారు.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, దేశ సేవలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు వాజ్‌పేయి అని అన్నారు. ఆయన విగ్రహావిష్కరణలో పాల్గొనడం తన రాజకీ య జీవితంలో చిర స్మరణీయ ఘట్టమని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ. వాజ్‌పేయి వేసిన అభివృద్ధి పునాదులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. జర్నలిస్ట్‌గా, కవిగా ప్రారంభమైన వాజ్‌పేయి ప్రయాణం దేశ ప్రధానిగా ఎదగడం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్ర మంలో బుడా చైర్మన్ శలగాల రాజశేఖర్ బాబు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు కె.బంగారు బాబు, జనసేన నాయకులు ఆమంచి స్వాములు, మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు నిషితారాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపుతో పర్యావరణ పరిరక్షణ







– ప్రతీ ఒక్కరూ విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలి
– శ్రీకాకుళం విద్యుత్ శాఖ ఎస్.సి నాగిరెడ్డి కృష్ణమూర్తి
– ఆర్. కె టెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన వారోత్సవాలు

**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని శ్రీకాకుళం విద్యుత్ శాఖ ఎస్.సి నాగిరెడ్డి కృష్ణమూర్తి అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఆర్. కె టెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం సర్కిల్ ఆఫీస్ లో ఇంధనం పొదుపు చేద్దాం ,భావితరాలకు వెలుగు నిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార రథాన్ని నాగిరెడ్డి కృష్ణమూర్తి ప్రారంభించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంత విద్యుత్ ను పొదుపు చేస్తే అంత విద్యుత్ ను ఉత్పత్తి చేసినట్లేనని తెలిపారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. ఇంధనాన్ని ఎలా పొదుపు చేయాలో చెప్పడమే కార్యక్రమ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇంధనాన్ని వృథా చేయకుండా పొ దుపు చేయడం వలన భావి తరాలకు మంచి భవిష్యత్ అం దించవచ్చునని తెలిపారు. అవసరమైన సమయంలో మాత్ర మే విద్యుత్ ఉపయోగించడం ద్వారా విద్యుత్ ఆదా అవుతుం దన్నారు. ఇందు కొరకు విద్యుత్ ఉపకరణాలను వాడాలని ,అందరూ ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. ఇంధన పొదుపు వల్ల సమాజానికి ,దేశానికి ,పరిసర ప్రాంతాలకు లబ్ది చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.టి సురేష్ , డి.ఈ పైడి యోగేశ్వర రావు ,ఆర్. కె టెక్ సొల్యూషన్స్ యాజమాని పప్పల రమేష్ కుమార్,ఏ.డి , ఏ.ఈ లు ,అదానీ గ్రూప్ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగలో అధిక దిగుబడినిచ్చే రకం - టీసీజీఎస్-1694



**వల్లూరు మండలం, ప్రజాజ్యోతి ఎ డిసెంబర్ 16 :** కె.వి.కె, ఊటుకూరు ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా మంగళవారం వల్లూరు మండలంలోని తోలుగంగనపల్లి గ్రామానికి చెందిన కేశవ రెడ్డి గారి పొలంలో వేరుశనగ పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కె.వి.కె శాస్త్రవేత్త డాక్టర్ వి. శిల్పకళ మాట్లాడుతూ, టీసీజీఎస్–1694 (విశిష్ట) వేరుశనగ రకం ఆకు మచ్చ తెగులు మరియు బెట్ట (ఎండ) పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం కలిగిన అధిక దిగుబడినిచ్చే రకమని తెలిపారు. ఈ రకం పంటను వేసిన 110 రోజుల్లో కోతకు సిద్ధమవుతుందని, ఎకరాకు సగటున 12 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశముందని వివరించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు ఈ రకం ఎంతో అనుకూలంగా ఉండటంతో రైతులు దీన్ని సాగులో వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం నుండి తెగుళ్ల శాస్త్రవేత్త డాక్టర్ వి. మాధురి, మండల వ్యవసాయ అధికారి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి, విఏయే దొరబాబు, అలాగే గ్రామ రైతులు పాల్గొన్నారు

## రాష్ట్ర మాజీ మంత్రి కాకాణికి దువ్వూరు కృతజ్ఞతలు.



**ముత్తుకూరు ,డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర మాజీ మంత్రి, ఉమ్మడి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కాకాణిగోవర్ధన్ రెడ్డికి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కార్యదర్శి, పోలం రాజు గుంట గ్రామ సర్పంచ్ దువ్వూరు హారిక రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయాన్ని ఆమె మంగళవారం ప్రజా జ్యోతి కి తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలకమైన మహిళా కార్యదర్శి పదవిని తనకు ఇచ్చినందుకు రాష్ట్ర మాజీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత నుకూడా కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు మహిళా విభాగం కార్యదర్శి దువ్వూరు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి, దువ్వూరు విజయసేనారెడ్డి, సన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు

# ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత గల నాయకుడు ఎరుబోతు రమణారావు

- రామన్న ఆశయం..చంద్రన్న అడుగుజాడ...లోకేష్ నాయకత్వం ఆయనకి శాసనం
- పార్టీ ఆవిర్భావం నాటి నుండి నిబద్ధత కలిగిన కార్యకర్తగా , నాయకునిగా మొదలైన ప్రస్తానం
- 44 వ డివిజన్ కు టిడిపి ప్రధాన కార్యదర్శిగా ,17 వ డివిజన్ కు టిడిపి అధ్యక్షునిగా సేవలు
- 2000,2005 లో కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం
- టిడిపి ఫ్లోర్ లీడర్ గా బాధ్యతాయుత ప్రవర్తన
- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 3 మ్యాన్ కమిటీలో సభ్యునిగా భాధ్యతలు
- కరోనా సమయంలో ఎమ్మెల్యే బోండా ఉమా సూచనల మేరకు ప్రజలకు అలుపెరగని సేవలు
- తెదేపా కోసం పదవులు ఆశించకుండా పని చేసిన నాయకుడు
- ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ గా నాగవంశ అభివృద్ధికి కృషి



**విజయవాడ,ప్రజాజ్యోతి న్యూస్** :నమ్మిన వారికి అండగా నిలబడే నైజం ... ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తిత్వం ...ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత,నిజాయితీ ,ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎరుబోతు రమణారావు...శూన్యం నుండి మొదలైన ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న ప్రస్తానం ఆయనది..పేద వర్గాల కోసం ,రాష్ట్ర అభివృద్ధి కోసం ,ప్రజా సంక్షేమం కోసం కూడు, గూడు ,గుడ్డ అనే నినాదం తో తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు క్రమశిక్షణతో ,నిబద్ధత కలిగిన కార్యకర్తగా ,నాయకునిగా మొదలైన మీ ప్రయాణం నాలుగు దశాబ్దాలుగా ప్రజా సేవకై అంకితమైంది..ఎన్టీఆర్ సమక్షంలో విద్యార్థి దశలోనే సభ్యత్వం తీసుకుని విజయవాడ అర్బన్ కమిటీ టి. ఎన్ .టి.యు.సి ఉపాధ్యక్షునిగా ,44 వ డివిజన్ కు టిడిపి ప్రధాన కార్యదర్శిగా ,నాలుగు పర్యాయాలు 17 వ డివిజన్ కు టిడిపి అధ్యక్షునిగా ఎనలేని సేవలు అందించారు. 1995 లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికలో స్వల్ప ఓటమిని చవి చూసిన మనోధైర్యాన్ని కోల్పోకుండా ఆత్మస్థైర్యంతో నిలిచి 2000,2005 లో కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కార్పొరేటర్ గా గెలవడం రమణారావు విజయానికి నాంది. అనంతరం కార్పొరేషన్ లో టీడీపీ ప్రతిపక్ష నేతగా టీడీపీ ఫ్లోర్ లీడర్ గా బాధ్యతాయుతంగా పనిచేసారు. 3 మ్యాన్ కమిటీ లో సభ్యునిగా ఉండటమే కాకుండా మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం ఉందని గుర్తించి 2014 కార్పొరేషన్ ఎన్నికల్లో కుటుంబ సభ్యురాలిని కార్పొరేటర్ గా గెలిపించిన చరిత్ర ఆయనది. కరోనా వంటి క్లిష్ట సమయంలో స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు సూచనల మేరకు పార్టీ తరుపున ప్రజలకు అలుపెరగని సేవలు అందించారు. బుడమేరు ముంపు ప్రాంత వాసులకు అందజేసిన సహాయ చర్యలకు స్వయంగా నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించడం రమణారావు సేవాతత్వానికి నిదర్శనం.వెనుకబడిన తరగతులకు చెందిన నాగవంశ కులాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పం తో నాగవంశ కుల సంఘానికి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా , కృష్ణాజిల్లా అధ్యక్షునిగా , విజయవాడ ఇంచార్జ్ గా , టిడిపి నాగవంశం సాధికారిక రాష్ట్ర కన్వీనర్ గా విశేషంగా సేవలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా గత వైసిపి ప్రభుత్వం అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలను , ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టి ప్రజలను చైతన్య పరిచి 2024 ఎన్నికల్లో టీడీపీ ఘన విజయానికి అలుపెరగని పోరాటం చేశారు. ప్రజా సేవలో , పార్టీ తరుపున చేపట్టబోయే కార్యక్రమాల్లో విశేషంగా అందించిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ గా నియమించడం గర్వించదగ్గ విషయం. పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నాగవంశ కుల అభివృద్ధికి నిర్వహిస్తున్న సమావేశాలు , ప్రతీ జిల్లాలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు , భవిష్యత్ తరాల కోసం బీసీ డి నుండి బీసీ ఏ జాబితాలోకి చేర్చాలన్న నినాదంతో ప్రతీ ఒక్కరిలో చైతన్యం కలిగిస్తున్నారు.

## ఖాసీమ్ బాషా ఆధ్వర్యంలో మెట్టుకూరు కృష్ణా రెడ్డిని కలిసిన మండల ఖాజీ తన్వీర్...



**అనంతసాగరం/ఆత్మకూరు: డిసెంబర్12,ప్రజా జ్యోతి ప్రతినిధి** :అనంతసాగరంకు చెందిన సయ్యద్ తన్వీర్ అహ్మద్ ఇటీవల అనంతసాగరం మండల నూతన ఖాజీగా నియమితులైన సందర్భంగా మంగళవారం అనంతసాగరం టీడీపీ మైనారిటీ నాయకులు ఖాసీం బాషా ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణా రెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాష్కూర్ అలీషా ఖాదరి దర్గా పిఠాదీపతులు సాని సాహెబ్,మజీద్ సాహెబ్,టీడీపీ నాయకులు మనోజ్ రెడ్డి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## భూములు విస్తీర్ణం తగ్గింది..... కొనుగోలుకు బదులు వారసత్వం నమోదు.



**మూడు అర్జీలు అందజేసిన రైతులు.** : ముత్తుకూరు, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) రీ సర్వే చేసినప్పుడు భూమి విస్తీర్ణం తగ్గిపోయిందని ఒక రైతు, తమకు సంబంధించిన పట్టా భూమిని కొనుగోలు భూమిగా ఉండాల్సి ఉండగా వారసత్వం భూమిగా నమోదు చేశారని మరో రైతు రెవిన్యూ శాఖ అధికారుల వద్ద వాపోయారు. మంగళవారం బ్రహ్మ దేవి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ శాఖ ఉన్నతాధికారులు భూముల సమస్యల పరిష్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రెండు సమస్యల పైన రైతులు ఇచ్చిన మూడు అర్జీలు తాసిల్దార్ స్వప్న పరిశీలించారు. సమస్యను పరిష్కారం చేసే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్, సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ అలీముత్తు, ఎంపీడీవో నాగమణి, వీఆర్వో నారాయణ, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల సన్నద్ధం



**చింతకొమ్మదిన్నె, ప్రజాజ్యోతి డిసెంబర్ 16 :** ఉమ్మడి కడప జిల్లా ఖో-ఖో జూనియర్స్ (బాల-బాలికలు), సీనియర్స్ (పురుషులు, మహిళలు) జట్ల ఎంపిక మంగళవారం పూర్తయి నట్లు జిల్లా ఖో-ఖో సంఘం అధ్యక్షుడు డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి తెలిపారు.సీ.కే. దిన్నె మండలం కృష్ణాపురంలోని నారాయణ రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలో ఈ ఎంపికలు నిర్వహించామని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఖో-ఖో సంఘం కార్యదర్శి జే. నరేంద్ర మాట్లాడుతూ, జూనియర్స్ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19 నుంచి 21 వరకు జె. పంగులూరులో జరిగే రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అలాగే సీనియర్స్ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 24 నుంచి 26 వరకు కృష్ణా జిల్లా గుడివాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పోటీ పడతారని పేర్కొన్నారు.జూనియర్స్ జిల్లా ఖో-ఖో జట్టుకు క్రీడా దుస్తులను కె ఎన్ ఆర్ ఎస్టేట్ (సుధీర్) స్పాన్సర్ చేయగా, సీనియర్స్ పురుషుల జట్టుకు ఎన్ఐక్యూ (యునిసెక్స్ బ్యూటీ సెలూన్), కడప వారు స్పాన్సర్గా నిలిచారని తెలిపారు. మహిళల సీనియర్స్ జట్టుకు డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి (యోగి వేమన యూనివర్సిటీ) క్రీడా దుస్తులు అందించడం పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ శివబాబు, డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి, నారాయణ పాఠశాల ఏజీఎం హరీష్ బసవరాజు మాట్లాడుతూ, ఖో-ఖో, కబడ్డీ వంటి క్రీడలు భారతదేశానికి చెందిన పురాతన క్రీడలని అన్నారు. ఖో-ఖో ఆడే క్రీడాకారుడు ఏ క్రీడనైనా సులభంగా నేర్చుకుని ఆడగలడని తెలిపారు.క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబర్చి గుర్తింపు సాధించాలని, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి కడప జిల్లా ఖ్యాతిని నిలబెట్టాలని ఆకాంక్షించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడాకారుల కోసం ఉద్యోగాల్లో క్రీడా కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచిన విషయాన్ని గుర్తు చేస్తూ, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే 2025లో తొలిసారిగా రాత పరీక్షలు లేకుండా క్రీడా ప్రతిభ ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం వల్ల పేద కుటుంబాల క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తున్నా యని తెలిపారు.ప్రాథమిక స్థాయి నుంచే క్రీడల్లో రాణిస్తే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ధైర్యం కూడా పెరు గుతుందని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను క్రీడాకారుడు ధై ర్యంగా ఎదుర్కోగలడని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఖో-ఖో సంఘం సభ్యులు సుధీర్, లక్ష్మి, రవి, పవన్ కుమార్, వెంకటసుబ్బయ్య, కృష్ణయ్య, లక్ష్మణ్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం ముగిసింది .....సీజనల్ వ్యాధులు వస్తాయి జాగ్రత్త.



**కృష్ణపట్నం గ్రామస్తులకు వైద్య ఆరోగ్యశాఖ సూచన.** : ముత్తుకూరు డిసెంబర్ 16( ప్రజా జ్యోతి) వర్షాకాలం ముగిసిందని వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు వస్తాయని గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని కృష్ణపట్నం గ్రామ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ సూచించింది. మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ మండలంలోని కృష్ణపట్నం గ్రామపంచాయతీ పరిధి రాంనగర్, హరిజనవాడ ప్రాంతాలలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వేచేపట్టారు. సాదారణ జ్వరాలు ,జలుబు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు వైద్యాధికారులు అవగాహన కల్పించారు. హరిజనవాడ , రాంనగర్ కూడలిలో వైద్యశిబిరం నిర్వహించి ముందస్తుగా మందులు పంపిణీ చేశారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వనీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని తద్వారా దోమల ఉధృతి తగ్గించవచ్చని చెప్పారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్స్ మార్క్, నిర్మల, హెల్త్ అసిస్టెంట్స్ బాలకృష్ణ, ఎం ఎల్ హెచ్ పి శోభారాణి, ఎ. ఎన్. ఎం సుబ్బమ్మ, ఆశాలు సుజాత, పూజిత పాల్గొన్నారు.

# రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన విజయవంతం:





## ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె రాఘవేంద్ర చౌదరి

ఎమ్మిగనూరు డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి ): కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి ఆధ్వర్యంలో JCDR వ్యవసాయ కళాశాల, తాడిపత్రి విద్యార్థులు RAWEP కార్యక్రమంలో భాగంగా రాళ్లదొడ్డి గ్రామంలో రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు మొక్కజొన్న, మినుములు, పత్తి మరియు మిర్చి పంటలలో ఉత్పత్తి-రక్షణ సాంకేతికతలు, ఉత్తమ వ్యవసాయ నిర్వహణ పద్ధతులుపై రైతు-శాస్త్రవేత్తల పరస్పర చర్చ సమావేశం నిర్వహించబడింది. అలాగే రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందిస్తున్న వివిధ సేవలు, శిక్షణా కార్యక్రమాలు, సాంకేతిక సహాయంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, "రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించడంతో పాటు, సమగ్ర పంట నిర్వహణ, సమగ్ర పురుగుల నియంత్రణ (IPM) మరియు ఖర్చు తగ్గించే సాంకేతికతలను పాటిస్తే దిగుబడులు పెరిగి ఆదాయం మెరుగుపడుతుంది. కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, శిక్షణలు, ప్రదర్శనల ద్వారా ఎప్పటికప్పుడు సహాయాన్ని అందిస్తుందని" తెలిపారు.అలాగే RAWEP కార్యక్రమం ద్వారా విద్యార్థులకు గ్రామీణ వ్యవసాయ పరిస్థితులపై ప్రత్యక్ష అవగాహన ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.RAWEP విద్యార్థులు వ్యవసాయ ప్రదర్శనలో వ్యవసాయ ఉత్పత్తులు, సమాచార పోస్టర్లు, విత్తనాల ప్రదర్శన, నమూనాలు (సమగ్ర వ్యవసాయ విధానం - IFS, సహజ మరియు సేంద్రియ వ్యవసాయం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగులు సాగు) ఏర్పాటు చేసి రైతులకు వివరించారు. అధికారులు మరియు రైతులు ఈ స్టాళ్లను సందర్శించి విద్యార్థుల నుండి సాంకేతిక సమాచారం పొందారు.ఈ సందర్భంగా RAWEP కార్యక్రమంలో తమ అనుభవాలను విద్యార్థులు పంచుకోగా, రైతులు కూడా ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.ఈ కార్యక్రమంలోడా. కె. రాఘవేంద్ర చౌదరి, కార్యక్రమ సమన్వయకర్త, కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి, ఏ డి ఏ మహమ్మద్ ఖాద్రి ఏవో శివశంకర్, ఏఈఓ ఎమ్మిగనూరు, డా. వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రతినిధి, JCDR వ్యవసాయ కళాశాల, తాడిపత్రి, RAWEP విద్యార్థులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎం.పీ.పీ పదవి కోల్పోయిన శెట్టినీలవేణి.

### పంచాయతీరాజ్ శాఖ నుండి ఉత్తర్వులు జారీ.



**అనంతగిరి మండలం. డిసెంబర్ 15. ప్రజా జ్యోతి న్యూస్.**: రిపోర్టర్ శంకర్.అనంతగిరి మండలం. డిసెంబర్ 15. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు. అనంతగిరి మండలం వైయస్సార్ పార్టీ మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నీలవేణి అధ్యక్షురాలు పదవిని కోల్పోయారు ఎంపీపీ పై అవిశ్వాసం తీర్మానం కోరుతూ 11.మంది ఎం.పీ.టీ.సీ సభ్యులు కొద్ది నెలల క్రితం జిల్లా కలెక్టర్ ను కలిసి అవిశ్వాసం పై అర్జీ పెట్టుకున్నారు ఈ సందర్భంగా అక్టోబర్ 30.వ తేదీన ఆర్డీవో లోకేశ్వరరావు అనంతగిరిలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న 11.మంది ఎం.పీ.టీ.సీ సభ్యులు ఎం.పీ.పీకి వ్యతిరేకంగా ఓటు వేయడంతో అవిశ్వాసం నెగ్గింది. శెట్టి నీలవేణిని ఎంపీపీ పదవి నుండి తొలగిస్తూ పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి శశి భూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు త్వరలో అమలు అవుతాయని స్థానిక మండల శాఖ అధికారులు వెల్లడించారు.

# 5జి మొబైల్ ఫోన్లతో సమర్థవంతంగా అంగన్వాడీ సేవలు..!



జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**డిసెంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపోర్టర్ :** మహిళా శిశు సంక్షేమ శాఖలో సమర్థవంతంగా సేవలను నిర్వహించేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 5జి మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయుక్తం అవుతాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ లకు సరఫరా చేసిన "శాంసంగ్ 5జి" మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల కలెక్టర్ మాట్లాడుతూ.. విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలకు అందచేసిన రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అంగన్వాడీలకు 5జి శ్యాంసంగ్ మొబైల్ లను ఈ నెల 11వ తేదీన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రాజెక్ట్ ల వారిగా అంగన్వాడీ వర్కర్లకు, బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లకు, సూపర్వైజర్ లకు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. డిపార్ట్మెంట్ ఉపయోగిస్తున్న అప్లికేషన్స్, పోషణ ట్రాకర్, బాలసంజీవని లో సమాచారం అప్లోడ్ వంటి సేవలను నిర్వహించేందుకు ఈ మొబైల్ సేవలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాకు సంబందించి 2494 మందికి 5జి మొబైల్స్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ మొబైల్ ఫోన్ల ద్వారా ఆ శాఖకు సంబందించిన సేవలను మరింత సమర్థవంతంగా, సులభతరంగా నిర్వర్తించాలని అంగన్వాడీ సిబ్బందికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడి పి.రమాదేవి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


# నేడు బొందిమడుగులకు ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ రాక

సర్పంచ్ చౌడప్ప



**తుగ్గలి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** మండలం పరిధిలోని బొందిమడుగుల గ్రామానికి ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ ఈనెల 17వ తేదీ బుధవారం ఉదయం 10.00 గంటలకు వస్తున్నట్లు సర్పంచ్ చౌడప్ప తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చౌడప్ప మాట్లాడుతూ బొందిమడుగుల లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులైన మారెళ్ళ? బొందిమడుగుల బ్రిడ్జి, సిమెంట్ రోడ్లు ను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ వస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నా యకులు, కార్యకర్తలు, తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ చౌడప్ప కోరారు.

# ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి ఎంపీడీవో పుల్లయ్య



**నందవరం డిసెంబర్16 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎంపీపీ (స్పెషల్) స్కూల్ ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సందర్శించారు. అక్కడ15 సంవత్సరములలోపు పిల్లలు ఆధార్ నమోదు మరియు అప్డేషన్ పనిని పరిశీలించడమైనది. ప్రభుత్వ ఆదేశముల మేరకు ఈనెల 16 నుంచి 24 వ తారీకు వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులను నందవరం మండలంలోని స్కూల్ల యందు నిర్వహిస్తున్నారు. కావున ఆధార్ నమోదు చేసుకొని వారు మరియు బయట సెంటర్ల యందు నమోదు చేసుకొని ఉంటే అప్డేషన్ చేసుకోవలసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసినదిగా విద్యార్థుల పేరెంట్స్ కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు ఏవో కృష్ణమూర్తి, నందవరం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ అబ్దుల్, వెల్ఫేర్ అసిస్టెంట్ శరత్ ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షులను కలిసిన టీడీపీ శ్రేణులు



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,డిసెంబర్ 16 :** ఏలూరు జిల్లా టిడిపి నూతన అధ్యక్షులుగా నియమితులైన ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ య్య (చంటి)ని కుక్కునూరు తెలు గుదే శం నాయకులు కలిసి శుభాకాం క్షలు తెలిపారు.అధ్యక్షులను కలిసిన వారిలో కుకునూ రు మండల టీడీపీ సీనియర్ నాయకులు ముప్పల శివయ్య, కరి వెంకట రామారా వు(కేవిఆర్)అల్లాడి సురేష్,కుకునూరు మురళి మోహన్, వనమా భాగ్యలక్ష్మి ఉన్నారు.

# ప్రతి ప్రయాణం సురక్షితం - హెల్మెట్ ధరించండి

హెల్మెంట్ ప్రాణరక్షణ -ప్రతి ప్రాణం విలువైనదే!

ఎస్పీ ఆదేశాలతో - ద్విచక్ర వాహనదారులకు అవగాహణ

ఎస్సై శివ నాగిరెడ్డి.



**డిసెంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** హెల్మెంట్ రూల్ మాత్రమే కాదు ప్రాణ రక్షణ కూడా అని వల్లూరు ఎస్సై శివనాగిరెడ్డి డీజీపీ ఉత్తర్వుల మేరకు. కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో..వల్లూరు మండలంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరింపుపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని వల్లూరు పోలీస్ సిబ్బందితో కలిసి మంగళవారం నిర్వహించిన ఎస్సై శివ నాగిరెడ్డి. వల్లూరు మండల పరిధిలోని ప్రధాన రహదారులు, గ్రామ కేంద్రాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో తిరుగుతూ ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని వివరించారు. బైక్ నడిపే వారు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్న వారు కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని అది ప్రతి ఒక్కరికి ఉపయో గమన్నారు. ఎస్సై శివ నాగిరెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ రూల్ మాత్రమే కాదు, ఇది మన ప్రాణాలకు రక్షణ అని ఒక్క క్షణం నిర్లక్ష్యం వల్ల ఒక కుటుంబం మొత్తం జీవితాంతం బాధ పడాల్సిన పరిస్థితి రావొచ్చన్నారు. ప్రస్తుతం చలి వాతావరణం తీవ్రంగా ఉండటంతో పాటు రోడ్లపై ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ తరుణంలో హెల్మెట్ తలకు రక్షణగా నిలుస్తుందన్నారు. ప్రమాదం జరిగితే తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలను కాపాడే ప్రధాన సాధనం హెల్మెట్ మాత్రమే. ప్రతి ఒక్కరికీ ఒక కుటుంబం ఉంటుంది, మనం బయటకు వచ్చామంటే మన కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారు. ఒకవేళ ప్రమాదం జరిగితే ఆ కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. పోలీసులు చెబుతున్న సూచనలు ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదు, పూర్తిగా ప్రజల భద్రత కోసమే. హెల్మెట్ ధరించకపోతే జరిమానాల కంటే ముందుగా ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. హెల్మెట్ ధరించకపోతే తలకు తీవ్రమైన గాయాలు, శాశ్వత వైకల్యం లేదా ప్రాణ నష్టం సంభవిస్తుందని, అదే హెల్మెట్ ధరిస్తే ప్రమాద తీవ్రత తగ్గి ప్రాణాలు కాపాడబడతాయని వివరించారు. హెల్మెట్ వాడకం వల్ల కుటుంబ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించలని కోరారు.

# హ్యూమన్ రైట్స్ కమిటీ సమావేశం

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,డిసెంబర్ 16 :**మండలంలోని కివ్వక గ్రామం నందు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం కు హైదరాబాద్ నుండి సంస్థ చైర్మన్,డాక్టర్ విజయమోహనరావు,డీజీ సీఈఓ చైర్మన్ హాజరయ్యారు.ఈ సమావేశంలో ఏలూరు జిల్లా కమిటీ సభ్యులను నియమిస్తూ వారికి అధికార పత్రములను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హ్యూమన్ రైట్స్ అంటే మనిషి యొక్క ప్రాథమిక హక్కులని వాటిలో జీవించే హక్కు,స్వేచ్ఛగా ఉండే హక్కు,సమానత్వపు హక్కు,విచారణ హక్కు,వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు,మత ప్రతిపాదన హక్కు,సమాచార హక్కు,విద్యా హక్కు,ఆరోగ్య హక్కు,పని హక్కు లు అని తెలిపారు.ఇవి మనిషి యొక్క ప్రాథమిక హక్కులని ఇవి ప్రతి ఒక్కరికి ఉండాలని తెలిపారు.ఇవి తప్పకుండ పాటిస్తూ,తమ హక్కులను గౌరవించాలని అన్నారు.అలానే డ్రగ్స్ వల్ల కలిగే దుష్ఫలితాలు వంటి వాటి గురించి అవగాహన సదస్సులు పాఠశాలలో, కళాశాలలో పెడుతూ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమలు ద్వారా జీరో క్రైమ్ నేషన్ నిర్మించాడానికి అందరు కృషి చేయాలని కోరారు.ఇం టర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ద్వారా 28 రాష్ట్రాల లో 15 దేశాల్లో కార్యాక్రమములు జరుగుతున్నాయని డీజీ సీఈఓ,చైర్మన్ అన్నారు.ఏలూరు హ్యూమన్ రైట్స్ సభ్యులుగా చీఫ్ అడ్వైసర్ గా మంత్రి గోపాలకృష్ణ, ప్రేసిడెంట్ గా కోలపూడి వసంత్ కుమార్,జనరల్ సెక్రెటరీ గా సుధాకర్ రావు,వైస్ ప్రసిడెంట్. బుడుగుల. తరుణ్,జిల్లా కోర్డినేటర్ గా బయ్యని.నాగేశ్వరావు నియమిం పబడ్డారు.




# ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాట్ ను ప్రారంభించిన:టిడిపి నాయకులు



**నందవరం, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ముగతి గ్రామంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ పుల్లయ్య,మండల నాయకులు రైస్ మిల్ నారాయణ రెడ్డి,గజేంద్ర రెడ్డి,బ్రహ్మానంద రెడ్డి, చిన్న రాముడు,ముగతి భార్గవ్ యాదవ్,ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో తాగునీటి సౌకర్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చెబుతుందని అందులో భాగంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని గ్రామాల్లో ఏర్పాటుచేసి గ్రామీణ ప్రజలకు మినరల్ వాటర్ ను అందిస్తుందని గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నందవరం ఎంపీడీఓ కృష్ణమూర్తి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ,పంచాయతీ సెక్రెటరీ రవి,కృష్ణమూర్తి,టీడీపీ నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి,చిన్న రాముడు,ముగతి భార్గవ్ యాదవ్,రామకృష్ణారెడ్డి,జగాపురం నరసింహులు, ఘట్టాల రంగన్న,బాపురం శ్రీను,ఎల్ఐసి గోపాల్, ముగతి గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు,హాలహర్వి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న, కాపు వీరారెడ్డి,కొండారెడ్డి,బాలరాజ్,ధర్మారెడ్డి, వీరారెడ్డి,సోమశంకర్ రెడ్డి,ఈడిగ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కడబూరి, ఈ.నవీన్ అర్జున్,యాదవ్,ఈడిగ ఆటో రవి,బోయ ఈరన్న, హుస్సేనయ్య,తదితరులు పాల్గొన్నారు.

# స్వామిత్వ సర్వేకు ప్రజలు సహకారం ఇవ్వాలి.

పంటపాలెం సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు.




**ముత్తుకూరు, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వే కార్యక్రమానికి పంటపాలెం గ్రామ సులు సహకారం ఇవ్వాలని స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు తెలియజేశారు. మంగళవారం గ్రామ సచివాలయంలో ఆయన అధ్యక్షతన ఈ అంశం పైన గ్రామసభను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సర్వే కార్యక్రమం పై పంచాయతీ కార్యదర్శి చలపతి తో పాటు సర్పంచ్ అవగాహన కల్పించారు. సర్వే వస్తున్న అధికారులకు వాస్తవ విషయాలు తెలియజేసి ప్రయోజనాలు పొందాలని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్బీఎస్కే-డీఈఐసీ ఆధ్వర్యంలో ఆర్డీటీ డమ్ అండ్ డెఫ్ పాఠశాలలో సమగ్ర ఆరోగ్య పరీక్షలు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** బుక్కరాయసముద్రం మండలంలోని ఆర్డీటీ డమ్ అండ్ డెఫ్ పాఠశాలలో చదువుతున్న హైస్కూల్ విద్యార్థులకు ఆర్బీఎస్కే-డీఈఐసీ ఆధ్వర్యంలో 4డీల (జన్మతహ లోపాలు, పోషక లోపాలు, వ్యాధులు, అభివృద్ధి లోపాలు) ఆధారంగా సమగ్ర ఆరోగ్య పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల నుంచి పాదం వరకు ఆరోగ్య పరీక్షలు చేపట్టారు.మొత్తం 230 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, ప్రవర్తనా లోపాలు మరియు అధిక చురుకుదనం ఉన్న 10 మంది, దంత సమస్యలు ఉన్న 24 మంది, దృష్టి లోపాలు ఉన్న 27 మంది, శ్రవణ సంబంధిత సమస్యలు ఉన్న 109 మంది విద్యార్థులను గుర్తించారు. గుర్తించబడిన పిల్లలను అవసరమైన చికిత్సలు, పునరావాస సేవల కోసం అనంతపురం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లోని జిల్లా ప్రారంభ జోక్యం కేంద్రం (డీఈఐసీ) ఓపీ నెం.99కు రిఫర్ చేశారు.ఈ కార్యక్రమానికి ఆర్డీటీ డైరెక్టర్ శ్రీ కె.ఎం. రఫీక్ హాజరై మద్దతు అందించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఈ.బి. దేవి ఆద్వర్యంలో, ఆర్బీఎస్కే ఇన్చార్జ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విష్ణుమూర్తి పర్యవేక్షణలో కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించబడింది. డీఈఐసీ బృందం సభ్యులు సిరిగిరి సుందర్ రావ్, ముత్యాలమ్మ, మరియు పాఠశాల ఉపాధ్యాయులు పూర్తి సహకారం అందించారు.ప్రత్యేక అవసరాలున్న పిల్లలను తొలిదశలోనే గుర్తించి చికిత్సలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యవసాయ అధికారి సురేష్ బాబు



**తుగ్గలి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండలం పరిధిలోని రామ్ కొండ గ్రామం యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు, మాట్లాడుతూ కందులను గవర్నమెంట్ మద్దతు ధరకు అమ్మదలచిన రైతులకు త్వరలోనే కందులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చేస్తామని , అలాగే రైతులు ఎవరికైనా ఎరువులు కావాల్సినట్లయితే మన రైతు సేవ కేంద్రాల్లో లభ్యం అవుతున్నాయని మరియు రైతులందరూ కూడా క్రాప్ డైవర్సిఫికేషన్ వైపు మొగ్గు చూపాలని అలాగే సెరికల్చర్ ను కూడా అభివృద్ధి అయ్యేలా రైతులు చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పట్టు పరిశ్రమ శాస్త్రవేత్త డాక్టర్ రమ్య, డిస్టిక్ సెరికల్చర్ ఆఫీసర్ ఆంజనేయులు , ASO విజయ్ కుమార్ మరియు టెక్నికల్ అసిస్టెంట్ శివతేజ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్స్ శ్రీ కల్చర్ అసిస్టెంట్స్ గ్రామ నాయకులు రైతులు పాల్గొనడం జరిగింది

# పల్స్ పోలియో కార్యక్రమం పై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం

**తుగ్గలి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన తుగ్గలి లోనే మండల పరిషత్తు సమావేశ భవనములో మంగళవారము పల్స్ పోలియో కార్యక్రమం పై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో విశ్వ మోహన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో, అలాగే స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులతో కలిసి ఈనెల 21వ తేదీ జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం పై పాఠశాలల్లో మరియు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ తుగ్గలి, పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 0బి5 సంవత్సరాల్లోపు పిల్లలు మొత్తం 7295 మంది చిన్నారులు ఉన్నారని తెలిపారు. వీరందరికీ ఈనెల 21న పల్స్ పోలియో కేంద్రాలలో మరియు 22, 23 తేదీలలో ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు చిన్నారులు కు వేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింద న్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతిని ధులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ రోజా రాణి, ఎం పి హెచ్ ఈ ఓ లు బండయ్య, వెంకట రమణయ్య, పీ హెచ్ ఎన్ లు సరస్వతి, రామక్క, సూపర్వైజర్లు నాగమ్మ, విద్యా భారతి, హెల్త్ అసిస్టెంట్లు సాంబ ,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## హైస్కూల్ పరిశుభ్రతపై విలేకరి సూచన - ప్రతినిధుల స్పందన వివాదాస్పదం

**గుడిబండ, ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 16 :** గుడిబండ మండలంలోని ఓ ప్రభుత్వ హైస్కూల్‌లో పరిశుభ్రత లేకపోవడంపై స్థానిక విలేకరి స్పందించారు. ప్రధానోపాధ్యాయునిని కలిసి, పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విలేకరి, "పరిశుభ్రత పాటించకపోతే పత్రికలో వార్త ప్రచురించాల్సి వస్తుంది" అని హెచ్చరించినట్టు హెచ్ఎం ప్రతినిధులు తెలిపారు. ఈ విషయాన్ని ప్రతినిధులు మీడియాతో పంచుకుంటూ, "ఇలాంటి విలేకరులను మేము చాలామందిని చూశాము. హెచ్చరికలు ఇవ్వడం సరికాదు" అని వ్యాఖ్యానించారు. విలేకరిని హెచ్చరించినట్టు పేర్కొనడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పాఠశాల పరిశుభ్రతపై ప్రశ్నించడం విలేకరి బాధ్యతగా భావించాల్సిన అంశమని, ఇది ప్రజాస్వామ్య విధానంలో భాగమని పలువురు స్థానికులు అభిప్రాయపడ్డారు. విలేకరి సూచనను అవినీతి మద్దతుగా అభివర్ణించడం పట్ల కొందరు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పాఠశాల పరిశుభ్రత వంటి ప్రజా ప్రయోజనాల అంశాలను వ్యక్తిగత విమర్శలుగా మలచడం సరికాదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో, విలేకరి పాత్రపై సమాజంలో చర్చ మొదలైంది.

## మత సామరస్యానికి ప్రతికగా.... అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుడు భిక్ష ఏర్పటు



మొలల డాక్టర్ మౌలాలి

**పత్తికొండ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** హిందువులు, ముస్లింల మధ్య ఉన్న స్నేహాన్ని, సహోదరత్వాన్ని చాటి చెప్పేలా పత్తికొండ పట్టణంలోని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో మొలల డాక్టర్ మౌలాలి మత సామరస్యానికి ప్రతికగా అయ్యప్ప మాల ధరించిన భక్తులకు ముస్లింలు భిక్ష (అన్నదానం) చేయడం అనేది మత సామరస్యానికి, మానవత్వానికి నిదర్శనం. ..అయ్యప్ప దీక్ష నియమాలను గౌరవిస్తూ సంప్రదాయ పద్ధతిలో శాఖాహారంతో సంప్రదాయాన్ని ప్రతిబిం బించేలా మాల నియమాలను పాటిస్తూ, వారి దీక్షకు భంగం కలగకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచారు.

## కడప జిల్లాలో కొత్త ప్రాజెక్ట్కు గ్రీన్ సిగ్నల్!



**డిసెంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లాలో విండ్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు హెటిరో సంస్థకు భూములు కేటాయిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు ఇచ్చింది. జిల్లాలోని కొండాపురం మండలం టి.కోడూరులో 30 ఎకరాలు, చామలూరు గ్రామంలో 10 ఎకరాలు, కొప్పోలులో 5 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఎకరాకు ఏడాదికి రూ.3 లక్షలు లీజు ప్రాతిపాదికన భూములు కేటాయించారు.

## జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్




**డిసెంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మంగళవారం జిల్లా సచివాలయంలోని జిల్లా పాలనాధికారి ఛాంబర్ నందు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన కడప గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించనున్న పట్టణ ఎస్‌హెచ్‌జీ కుటుంబాలలోని నిరుద్యోగ యువత కోసం నిర్వహించనున్న జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నిర్దేశించిన ఒక కుటుంబం %-% ఒక వ్యాపారవేత్త లక్ష్యానికి అనుగుణంగా మెప్మా సంస్థ ఎస్‌హెచ్‌జీ సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉన్న ఆసక్తి, అనుభవం, నైపుణ్యాల ఆధారంగా ఋణాధారిత స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయబడతాయని తెలిపారు. దీని కోసం జాబ్ మేళాల నిర్వహణలో విశిష్ట అనుభవం కలిగిన "నిపుణ %-% హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ" తో మెప్మా సంస్థ ఒప్పందం కుదుర్చుకొని, జాబ్‌మేళాల ద్వారా సంఘ సభ్యుల కుటుంబాలలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## 21న పల్స్ పోలియో కార్యక్రమం పై సమీక్షా సమావేశం



**డిసెంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఈ నెల 21న ఏపీలో పల్స్ పోలియో పై వనిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సమీక్షా సమావేశం జరిగినది ఈ కార్యక్రమం లో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మల్లేష్ మైదుకూరు మునిసిపల్ కమీషనర్ రంగస్వామి ఎమ్మార్వో నరేంద్ర స్థానిక హాస్పిటల్ డాక్టర్స్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు. రాష్ట్రం లో 54 లక్షల మందికి పైగా పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 38,267 సెంటర్లను అధికారులు ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికే జిల్లాలకు 61 లక్షల 26 వేల 120 పోలియో డ్రాప్స్ డోస్ లు పంపిణీ జరిగాయని, 5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కల్ని తప్పకుండా వేయించాలని సూచించారు.

## బెంగళూరు మంత్రాలయం రహదారికి రూ 5 కోట్ల తో మరమ్మతు పనులు చేపట్టేందుకు మంగళవారం జి. ఎర్రగుడి గ్రామంలోభూమి పూజ

చేసిన ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్



**తుగ్గలి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ అన్నారు. బెంగళూరు మంత్రాలయం రహదారికి రూ 5 కోట్ల తో మరమ్మతు పనులు చేపట్టేందుకు మంగళవారం జి. ఎర్రగుడి గ్రామంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి ఎంత ముఖ్యమో సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్ల భవనాల శాఖ ఈఈ పద్మనాభ రెడ్డి, డిఈఈ శివ రుద్ర కుమార్, ఏఈ సునీల్ కుమార్, టిడిపి నాయకులు తుగ్గలి నాగేంద్ర, మనోహర్ చౌదరి, తిమ్మయ్య చౌదరి, బీసీ వెంకటస్వామి, చంద్రశేఖర్ యాదవ్, మిద్దె రవి కుమార్, యాదవ్, మిద్దె వెంకటేష్ యాదవ్, అప్పా వేణుగోపాల్, శ్రీనివాసులు గౌడు, తిరుపాల్ నాయుడు, వెంకట్రామ చౌదరి, సోమశేఖర్ గౌడ్, చెన్నంపల్లి సంజీవ చౌదరి, జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు, కాంట్రాక్టర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన గీతా పారాయణం



**డిసెంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నుండి గీతా పారాయణం ప్రారంభమైంది. ఈనెల 29వ తేది వరకు ప్రతిరోజు సాయంకాలం జరిగే శ్రీ మద్భాగవత్ గీతా ప్రవచనంలో భాగంగా మొదటిరోజు ప్రవచన కార్యక్రమంలో రత్నమ్మ ప్రవచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, అన్నమయ్య కళా పీఠం రమణయ్య, నాగశయనం, పురోహితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు



**డిసెంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక అన్నవరం నందు డి.హుస్సేనమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కారాలు చేయడానికి బంధువులు ఎవరూ ముం దుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు ప్రసన్న కుమార్, సురేష్ పాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పార్క్‌ను అభివృద్ధి చేయాలి - ఎంపీజే



**డిసెంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పట్టణంలోని గాంధీ పార్క్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, అభివృద్ధి చేయాలని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ఇంచార్జ్ ఎండి. అయూబ్ ఖాన్ కోరారు. మంగళవారం ఆయన ఈ విషయమై ఎంపీజే ప్రతినిధులతో కలిసి అసిస్టెంట్ కమిషనర్ డి. కొండయ్యకి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గాంధీ పార్క్‌కు చుట్టూ కంచె లేకపోవడం వల్ల కుక్కలు ఎక్కువగా లోపలికి వస్తున్నాయని, ఆకతాయి పిల్లలు అరుగులు, ఆట వస్తువులు ధ్వంసం చేస్తున్నారని తెలిపారు. అలాగే సిబ్బందిపై దాడుల ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్క్‌కు వెంటనే కంచె ఏర్పాటు చేయడంతో పాటు, సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పార్క్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, పట్టణ కార్యదర్శి రఫిక్, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు ఎస్పీ ముక్తియార్, అబ్దుల్ గని, అల్లా ప్రకాష్, ఫరాన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమష్టి కృషి "పోలీస్ కళా-జాగృతి బృందం" నాటక ప్రదర్శన

**డిసెంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం డెంటల్ కాలేజ్, రిమ్స్-కడపలో "పోలీస్ కళా-జాగృతి బృందం" ఇన్‌చార్జ్ జి.నరసరామ్ మరియు టీమ్ చే 'ఓయువతా... మేలుకో" నాటక ప్రదర్శన ద్వారా దంత వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ నేటిసమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెంవేర్చి గొప్ప డాక్టర్లు అయి సమాజానికి సేవ చేయాలని హితవు పలికారు. మత్తుపదార్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షలు గురించి తెలియజేశారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాలన్నారు. దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.జోష్న మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. అలాగే నార్కోటిక్స్ ఏఎస్ఐ మల్లయ్య, ఈగల్ టీం అయూబ్ ఖాన్ మాట్లాడుతూ "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం- భవి ష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు. "పోలీసు కళా-జాగృతి బృందం" ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరిం చింది. ఈకార్యక్రమంలో దాదాస్ అడిక్షన్ సెంటర్ టీమ్ రామ్మోహన్, రంగస్వామి, దంత వైద్యులు, సిబ్బంది మరియు దంత వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



# సాగునీటి సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు జన్మదిన వేడుకలు.



**ముత్తుకూరు ,డిసెంబర్ 16( ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బ్రహ్మదేవి సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు ఏ విష్ణువర్ధన్ రావు శర్మ జన్మదిన వేడుకలు కార్యక్రమం మంగళవారం రాత్రి స్థానికంగా జరిగింది. మండల టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి మేకల శివ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో లింగాయపాలెం గ్రామంలోని విష్ణువర్ధన్ రావు శర్మ నివాసం నందు జరిగింది. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేయించారు. ఆత్మీయంగా సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాగునీటి సంఘం అధ్యక్షుడు మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్, బొబ్బేపల్లి అంకయ్య, ప్రసాదు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీలోకి చేరిన రిటైర్డ్ డి.ఎస్.పి పులి విజయ్ కుమార్.



**అనంతగిరి మండలం. డిసెంబర్ 15. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** పోలీస్ శాఖలో డి.ఎస్.పి హోదాలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన అనంతరం సాటి గిరిజన వ్యక్తిగా గిరిజనులకు తెలుగుదేశం పార్టీ కి సేవ చేయాలనే సంకల్పంతో మంగళవారం నాడు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు పులి విజయ్ కుమార్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. చిలకల గేడ్డ గ్రామపంచాయతీ పరిధి వెంకయ్యపాలెం గ్రామం దగ్గర స్థిర నివాసంఏర్పరచుకుని రిటైర్డ్ డి.ఎస్.పి విజయ్ కుమార్ జీవనం సాగిస్తున్నారు అయితే అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శివేరి దోన్ను దొర గిరిజన ప్రజలకు చేస్తున్న సేవలు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న కృషిని గమనించి పార్టీలోకి చేరాలనే ఆలోచన రావడంతో మంగళవారం నాడు ఇన్చార్జి దోన్ను దొర. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సో వెరీ సుబ్బారావు. పార్టీ ఉపాధ్యక్షులు మజ్జి భీమరాజు. ఎస్టీ సెల్ అధ్యక్షుడుశంకర్రావు తదితరులఆధ్వర్యంలో రిటైర్డ్ డిఎస్పి పులి విజయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొని కార్యకర్తలు.అభిమానులు నాయకుల సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా రిటైర్డడిఎస్పి విజయ్ కుమార్ మాట్లాడుతూ . ఎంతో ప్రేమ అభిమానముతో పార్టీలోకి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని పార్టీఅభివృద్ధికి కృషి చేస్తూ సాటి గిరిజనుడుగా గిరిజన ప్రజలకు తన వంతు సహాయక సహకారాలుఅందిస్తానని తెలుపుతూ ఇన్చార్జి దొరకు ప్రత్యేక గుర్తింపు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ పొదుపే భవిష్యత్‌కు భరోసా: కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** విద్యుత్ వినియోగంలో పొదుపు పాటిస్తేనే రానున్న తరాలకు భద్రమైన భవిష్యత్ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీకి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవసరం లేని సమయంలో విద్యుత్ వినియోగం పెరుగుతోందని, దీనివల్ల ఇంధన వనరులపై భారం పెరుగుతోందన్నారు. పాతబడ్డ, అధిక విద్యుత్ వినియోగించే పరికరాలను వాడకూడదని సూచించారు. విద్యుత్ పొదుపు అనేది ప్రతి కుటుంబం అలవర్చుకోవాల్సిన బాధ్యతగా మారాలని అన్నారు. సౌర విద్యుత్ వంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగంపై ప్రజలను మరింత చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ పొదుపు పద్ధతులపై గ్రామ స్థాయి వరకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యుత్ శాఖ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. విద్యుత్ శాఖ సిబ్బంది పట్టణంలో ప్లేకార్డులు, నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

# అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబు




**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** టీడీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబును నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసినట్లు సమాచారం. మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు తనయుడైన ఆయన ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సుదీర్ఘకాలంగా పార్టీలో కొనసాగుతూ మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. సామాజిక సమీకరణల నేపథ్యంలో ఈ పదవి లభించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా, ఆయన అన్న సుగవాసి బాలసుబ్రమణ్యం రాజంపేటలో ఓటమి అనంతరం ఇటీవల వైసీపీలో చేరారు.

# డిప్యూటీ తహసీల్దార్ కి సీపీఐ పార్టీ నాయకులు వినతి.

## రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర అందించి,రైతులను ఆదుకోవాలి.

**కళ్యాణదుర్గం : డిసెంబర్ 16,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు సీపీఐ రైతు సంఘము కౌలు రైతు సంఘం అధ్వర్యములో కుందుర్పి మండల డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బి.కే గోపాల్,సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి శెట్టూరు నరసింహులు,నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు సమక్షంలో అందిస్తూ,ఈ సంధర్బంగా సీపీఐ నియోజకవర్గం సహాయ కార్యదర్శి శెట్టూరు నరసింహులు మాట్లాడుతూ,కుందుర్పి మండలవ్యాప్తంగా పత్తి,వేరుశనగ,మొక్కజోన్న అనేక రకమైన పంటలుసాగుచేయడం జరిగింది.పంటకాలము పూర్తీ అయ్యి కోతలు జరుగుతున్నాయి కాని,గిట్టుబాటు ధర అయితే రైతులకు అందించడం లేదు,వేరుశనగ 35వేలు నుండి 40,వేలు వరకుపెట్టుబడి పెడితే కేవలము ఎకరాకు రెండు, మూడు బస్తాలు దిగుబడి వస్తే అది కూడ క్వింటా వేరుశనగ ధర కేవలం 5వేలు నుండి 6వేలు అడుగుతున్నారు.మొక్కజోన్న పంట ఎకరాకు పెట్టుబడి 35,000 రూపాయలు సాగు ఖర్చులు అవుతున్నాయి.నెల కిందట 2300రూ ఉన్న మొక్కజొన్న క్వింటా ధర ఈరోజు 1700కు రావడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు ధర కూడ రెండు నెలలు అప్పుగా రైతుల నుండి ప్రయివేటు వ్యాపారస్తులు కోనుగోలు చేస్తున్నారు.మరో సమస్య చూసుకుపోతే అమాంతంగా రేట్లు తగ్గిస్తున్నారు.అందుకోసం క్వింటా మొక్కజొన్నలను 2,500రూ"తో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.మరియు వేరుశనగ రైతుల పరిస్థితి కూడా చాలా దుర్మార్గంగా ఉంది.వేరుశనగ క్వింటా బస్తా 10,000రూ"తో కొనుగోలు చేయాలి.అప్పుడే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుంది .సాగుఖర్చులు అధికమై దిక్కుతోచక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల చేసుకుంటున్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పత్తి క్వింటా ధరను 12వేల రూపాయలతో కొనుగోలు చేయాలి.రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలకు ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరలకు కనీసము 30శాతము బోనస్ తో ప్రభుత్వమే రైతు సేవా కేంద్రముల ద్వారా గిట్టుబాటు ధర అందించి కొను గోలు చేయాలని,ఇప్పటికైనా కేంద్రరాష్ట ప్రభుత్వాలు రైతులు అన్ని విధాలుగా రైతులను ఆదుకోవాలని,సీపీఐ ఆంద్రప్రదేశ్ రైతు సంఘము కౌలు రైతు సంఘం ద్వారాడిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమములో సీపీఐ శెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరాయుడు,రైతు సంఘం మండల కార్యదర్శి నాగభూషణ,వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు బిస్లప్ప,వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రకాష్,మహిళా సమైక్యరాలు పాల్గొన్నారు కవితమ్మ,నాగరాజు.తధితరులు పాల్గొన్నారు.





# దేవగుడిలో 18న ఉచిత మెగా వైద్య శిబిరం




**డిసెంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :**డిసెంబర్ 18న జమ్మల మడు గు నియోజకవర్గం దేవగుడి గ్రామంలో ఎస్బిఐ ఫౌండేషన్ మరియు నేచర్ సంస్థ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు శ్రీశ్రీ హోలీస్టిక్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నేచర్ సంస్థ డైరెక్టర్ ఎస్ వికాస్ బాలరాజు అలాగే కోఆర్డినేటర్ బంగారు బాబు అలాగే కడప జిల్లా నేచర్ సంస్థ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే ఆర్ ప్రభంజన్ సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు ఉచితంగా చేసి మందులు కూడా ఉచితంగా ఇవ్వబడునని, అలాగే ఈ ఉచిత వైద్య శిబిరం నందు గుండె సంబంధిత వ్యాధులకు ఎముకలు సంబంధించిన వ్యాధులకు అలాగే సాధారణ వ్యాధులకు అలాగే ఊపిరితిత్తుల వ్యాధులకు ఉచితంగా వైద్యం అందించుదురని ఈ సదవ కాశాన్ని దేవగుడి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఎస్బిఐ నేచర్ సంస్థ వారు తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం దేవగుడి గ్రామం నందు గవర్నమెంట్ హై స్కూల్ ఆవరణమునందు ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు జరుగునని వారు తెలియజేశారు.

# యూనిఫైడ్ సర్వేకు పురపాలక ప్రజలందరూ సహకరించండి

## మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా యూనిఫైడ్ సర్వే ప్రారంభం కాబోతుందని ఈ సర్వే ద్వారా ప్రజల నుండి సమగ్ర కుటుంబ, ఆర్థిక, సామాజిక, విద్యా మరియు ఉద్యోగ సంబంధ సమాచారం సేకరించే విధముగా ఈ సర్వేను ప్రభుత్వం రూపకల్పన చేశారన్నారు సుమారు నెల రోజులపాటు ప్రతి గడపకు వెళ్లి ఆ కుటుంబంలోని ప్రతి వ్యక్తి యొక్క సమాచారాన్ని సేకరించి వారికి %జుఖ్జ% ద్వారా సర్వే చేయవలసి ఉంటుందని ఈ సర్వే ప్రభుత్వం నుంచి అందే పథకాలు మరియు ఇతర ప్రయోజనాల కొరకు ఉపయోగపడునని తెలిపారు కావున బద్వేల్ పురపాలక సంఘంలోని ప్రజలందరూ కూడా ఈ సర్వే కి సహకరించవలసినదిగా మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి కోరారు.

# శబ్ద కాలుష్యం చేసే సైలెన్సర్లు వాడితే బైకులు సీజ్ చేస్తాం

## – బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప, యస్.ఐ జయ రాములు



**బద్వేల్, డిసెంబర్ 16,(ప్రజా జ్యోతి న్యూస్):** ద్విచక్ర వాహనదారులు శబ్ద కాలుష్యం చేసే సైలెన్సర్ ఉపయోగించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప, యస్. ఐ జయరాములు హెచ్చరించారు. జిల్లా యస్ పి శ్రీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, మైదుకూరు డి యస్ పి రాజేంద్రప్రసాద్ ఉత్తర్వుల ప్రకారం బద్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ యస్ లింగప్ప , ఎస్.ఐ యు.వై జయరాములు మంగళవారం బద్వేల్ పట్టణం లో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలకు కాలుష్య ప్రమాణాల నిబంధనలు ఉల్లంఘించి బుల్లెట్ వాహనాల సైలెన్సర్ లు మార్చి నడుపుతున్న వారికి జరిమానా విధించారు.మరోసారి శబ్ద కాలుష్యం చేసే ఇతర సైలెన్సర్ లు వాడితే బైక్ సీజ్ చేస్తామన్నారు. బైక్ ల సైలెన్సర్ లను తీసివేయించి వాటి స్థానంలో కంపెనీ సైలెన్సర్స్ బిగించారు.,మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, స్టంట్స్ లేదా వాహనాల్లో అక్రమ మార్పులు గుర్తిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ, యస్.ఐ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై ఎఫ్ఎంటీ ఐసీఆర్పీలకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం



**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ న్యాచురల్ ఫార్మింగ్ (ఏపీసీఎన్ఎఫ్) ఆధ్వర్యంలో ఎఫ్ఎంటీ మరియు ఐసీఆర్పీలకు ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా రామాపురం మండలంలో నిర్వహించిన ఫీల్డ్ విసిట్లో భాగంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ వెంకట మోహన్ గారు పాల్గొని మాట్లాడుతూ, ఐసీఆర్పీలు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలను సమగ్రంగా వివరించారు. గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ సూత్రాలను రైతుల వరకు చేరవేయడంలో ఐసీఆర్పీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయ విధానాల ప్రయోజనాలు రసాయన రహిత పంటల ద్వారా భూమి సారాన్ని కాపాడటం, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ అనే రైతు పొలంలో ఏర్పాటు చేసిన కూరగాయల మోడల్, ఏటీఎం మోడల్స్ పరిశీలించారు. ప్రతి మోడల్‌పై ఐసీఆర్పీలకు ప్రాయోగిక శిక్షణ ఇవ్వడంతో పాటు పంటల సరళి సాగు విధానంపై వివరించారు. మొక్క తర్వాత మొక్క నాటే విధానం ద్వారా పురుగుల నియంత్రణ సాధ్యమవుతుందని, రైతులకు నెలసరి ఆదాయం పెరుగుతుందని వివరించారు. అనంతరం ఇన్‌పుట్ ప్రిపరేషన్‌పై ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, సీడ్ పెల్లెటైజేషన్ తయారీ విధానాలు, వాటి ప్రయోజనాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే విత్తన గులికల వాడకం, మిశ్రమ విత్తనాలు, సహ పంటల ఎంపిక వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. భూమిలో సూక్ష్మజీవులు మెరుగవ్వడం, నీటి నిల్వ సామర్థ్యం పెరగడం, పురుగుల నియంత్రణకు సహకరించడం వంటి ప్రయోజనాలను వివరించారు. పలు పండ్ల పంటలతో పాటు బహుళ పంటల సాగు ద్వారా ప్రకృతి వ్యవసాయంలో స్థిరత్వం, భూసార పరిరక్షణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పంటల పెరుగుదలపై వాటి ప్రభావాన్ని చూపిస్తూ ప్రదర్శన (డెమో) నిర్వహించారు. ఎన్ఎఫ్ఏ రమణ నాయక్, మాస్టర్ ట్రైనర్స్ చిన్న రెడ్డన్న, ఎస్. వెంకటరమణ, మధుకర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

## దాతల సహకారంతో లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తాము అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్

## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్



**రాయచోటి డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వీరబల్లి(మం),సానిపాయ(గ్రా) వాస్తవ్యులు పైడి.వెంకటయ్య గారి 4 వ వర్ధంతి సంధర్భంగా ఆయన కుమారుడు పైడి.పరమేశ్వర్ గారి ఆర్థిక సహాయంతో ప్రేమాలయంవృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాత పైడి.పరమేశ్వర్ మాట్లాడుతు ఈ రోజు మా తండ్రి పైడి.వెంకటయ్య గారి 4 వ వర్ధంతి సందర్భంగా నా వంతుగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలి

## ఏఐఎస్ఎ
## ప్రభుత్వ వైద్య విద్యను పరిరక్షించాలి ఏఐఎస్ఎ
## ఏఐఎస్ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల లవకుమార్



**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం అవలంబించే విద్యా వ్యతిరేక విధానాలు మానుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల లవకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేసేవిధానాన్నిఉపసంహరించుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి సంఘాలను పాఠశాలలోకి వెళ్లకూడదు అని జీవో నెంబర్ 04 ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఆ జీవో నెంబర్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, పాఠశాలలు ఏమైనా నిషేధిత ప్రాంతాలుగా ఉన్నాయా అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 ని రద్దు పరచాలి,రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ స్ నిధులను వెంటనే విడుదల చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతిగృహాలకి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి.కామన్ పీజీ సెట్ విధానాన్ని రద్దు పరచాలి.రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న 3480 పోస్టులను భర్తీ చేయాలనీ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులకు యువగలం పాదయాత్ర లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ నాయకులు రోహిత్,నాగార్జున,సన్నీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# టిడిపి నాయకుడు మేకల లక్ష్మన్న అనారోగ్యంతో మృతి



**తుగ్గలి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** మండలం పరిధిలోని రాతన గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మాజీ ఉప సర్పంచ్ మేకల లక్ష్మన్న( 51) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. గత కొంత కాలం నుండి అనారోగ్యానికి గురి కావడం జరిగింది. మేకల లక్ష్మన్న మృతి పట్ల టిడిపి రైతు విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి, టిడిపి నాయకులు సంజీవ తదితరులు సంతాపం తెలియజేసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేకల లక్ష్మన్న మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటుని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తాము, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# ఆవు దూడలపై చిరుత దాడి.





## చిరుత దాడితో రైతుకు భారీ నష్టం.
## భయాందోళనలో తిమ్మాపురం గ్రామస్తులు

**కంబదూరు డిసెంబర్ :16(ప్రజా జ్యోతి),రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండలంలోని తిమ్మాపురం గ్రామ శివారులో చిరుత కలకలం సృష్టించింది.మంగళవారం తెల్లవారుజామున గ్రామ శివారులోకి వచ్చిన చిరుత.రెండు ఆవు దూడలను చంపి తినేసింది.ఈ ఘటనలో రాధాకృష్ణ అనే రైతుకు చెందిన పశువులు మృత్యువాత పడటంతో ఆయన తీవ్రంగా నష్టపోయారు.ఇదే ప్రాంతంలో గతంలో కూడా చిరుత దాడులు జరిగాయని గ్రామస్తులు తెలిపారు ఇప్పటికే ఐదు సార్లు చిరుత పశువులపై దాడి చేసి ఐదు పశువులను చంపేసిందని వారు ఆరోపిస్తున్నారు.చిరుత సంచారంపై ఫారెస్ట్ అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చిన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.చిరుత కారణంగా పొలాలకు వెళ్లేందుకు కూడా భయపడుతున్నామని, పిల్లలు%-%పశువుల భద్రతపై ఆందోళన నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే స్పందించి చిరుతను పట్టుకొని మరొక అటవీ ప్రాంతానికి తరలించాలని ఫారెస్ట్ శాఖను గ్రామస్తులు కోరారు.

# ఈనెల 19న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు వాహనాల వేలంపాట..



**కంబదూరు డిసెంబర్:16(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండల కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు , గతంలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలకు ఈ నెల అనగా డిసెంబర్ 19 న శుక్రవారం ఉదయం 10:30 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ సునీల్ కుమార్ , మంగళవారం మీడియాకు తెలిపారు.ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు వేలం పాట కార్యక్రమం చేపడుతున్నామని వారు చెప్పారు.. వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, జిరాక్స్ తీసుకొని ముందస్తుగా 3000 రూపాయలు చెల్లించి ,టోకెన్ పొందాలన్నారు ..వేలం పాటలో వాహనాలను పొందినవారు , అందుకు సంబంధించిన మొత్తం జీఎస్టీ అమౌంట్ చెల్లించి వాహనాలను తీసుకెళ్లాల్సి ఉంటుందని వారు తెలియజేశారు .

# పదోన్నత పొందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఘన సన్మానం



**కాకినాడ జిల్లా డిసెంబర్ 16( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఉద్యోగ రీత్యా అంకితభావంతో పనిచేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని స్థానిక ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు అన్నారు. మండలంలోని ఒమ్మంగి, పెద్దిపాలెం ,గోకవరం, పంచాయతీల కార్యదర్శిలు గ్రేడ్ 2 నుంచి గ్రేడ్ వన్ గా పదోన్నతి పొందారు. అలాగే గజ్జనపూడి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం మధుసూదన్ రాజు గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 2 గా పదోన్నతి పై పలు గ్రామాలకు పదోన్నతి వెళుతున్న , దడాల నాగ మహేష్ , పాలేపు నాగమణి, సోమిరెడ్డి చిన జగ్గరాజు లు, ఎంపీడీవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సురేష్ కుమార్ సీనియర్ అసిస్టెంట్గా పదోన్నతి పై రంపచోడవరం పి ఆర్ ఇంజనీరింగ్ సబ్ డివిజన్ కు బదిలీ అయినా సురేష్ లను ఘనంగా సన్మానించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో అధికారులు మాట్లాడుతూ ఉద్యోగులు సేవా దృక్పథంతో పనిచేయాలని అప్పుడే ప్రజల అభిమానాలు పొందుతారన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కాశీ విశ్వనాథ్, పిఆర్ జెఈ ఎం సత్య ప్రకాష్, ఎంపీడీవో కార్యాలయం పరిపాలన అధికారి మూర్తి, గ్రామ కార్యదర్శిలు జ్యోతుల పద్మరాజు, సిహెచ్ వేణుగోపాలరావు, లక్ష్మీనారాయణ, భవాని, సౌజన్య, శివరామకృష్ణ, సాంబ, ఆర్ వి వి రమణ,తేజ ప్రతాప్,అరుణ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు.

## రెండు బైకులు 30,600 /- నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు.




**కళ్యాణదుర్గం : డిసెంబర్ 16,(ప్రజా జ్యోతి).డివిజన్ ఇం ఛార్జి శివశంకర్. :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డిఎస్పీ పి.రవి బాబు, కళ్యాణదుర్గం రూరల్ సీఐ .నీలకంఠేశ్వర్ వారి పర్యవేక్షణలో కుందిర్పి మండల పిఎస్సై చిన్న రాయుడు మరియు సిబ్బందితో కలిసి మంగళవారం పేకాట స్థావరాలపై పోలీసుల దాడులలో భాగంగా పోలీసులు పేకాట ఆడుతున్నారని తమకు రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు చేయడంతో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేసి,వారి నుండి రెండు బైకులు,రూ.30,600 /- రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# వాతావరణ మార్పులకు అనుగుణంగా ఆహార భద్రత జీవనోపాధిపై రైతులకు అవగాహన కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లె డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగ పల్లె నందు గల సచివాలయంలో వాతావరణం లో వచ్చే మార్పులకు అనుగుణంగా ఎలాంటి పంటలు పండించాలి, ఆహార భద్రత జీవనోపాధి వాటిపై మద్దిరేవుల, పందిళ్ళపల్లి, అగ్రహారం గ్రామాల రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు స్టేట్ మేనేజర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ వాతావరణం లో వచ్చే మార్పులకు సమయార్ధం కావాలని సూచించారు. మీ గ్రామాలలో ఉన్నటువంటి పకృతి వనరులను ఉపయోగించుకొని జీవనోపాధి సాగించాలని తెలిపారు అలాగే మీకు ఉపయోగకరంగా ఉన్నటువంటి పకృతి వనరులు ప్రమాదంలో ఉంటే వాటిని గుర్తించి మాకు తెలి య జేయాలని సూచించాడు మూడు గ్రామాల రైతులు పాల్గొని వాళ్ల గ్రామాలలో ఉన్నటు వంటి సమస్యలను తెలిపారు వంకలలో ఉన్నటువంటి చెక్ డాములు, చెరువు ఆనకట్టలు, ఇంకుడు గుంతలు పాడైపోయినాయని, రోడ్లు సరిగా లేవని, పాత దేవాలయాలు శిథిలావస్థలో ఉన్నాయని అధికారుల దృష్టికి రైతులు తీసుకెళ్లారు ఆయా అధికారుల దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్లి పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, చందన, లక్ష్మి,గంగిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తులసి, మండల రామాంజనేయులు, గంట వెంకటకృష్ణ ముగి వెంకటరమణ, సుబ్బారెడ్డి, రాజు, సుంకర వెంకటరమణ, జానకి ఆంజనేయులు వట్టి కాళ్ల వెంకటరమణ, పకృతి వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు

# అఖిల భారత ప్రహార్ మహాయజ్ఞం గురించి గ్రామ ప్రజలకు వివరిస్తున్న

## కర్నూలు జిల్లా ప్రచారక్ ఆర్ఎస్ఎస్ వెంకట శేషు, మరియు ఎస్ ఎస్ ఎఫ్ ఖండ ధర్మ ప్రచారక్ గిడ్డయ్య పత్తికొండ



**తుగ్గలి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి లోని జడ్పీ పి హెచ్ హై స్కూల్ ఆవరణంలో తుగ్గలి గ్రామ ప్రజలకు విజయ్ దివాస్ గురించి వివరించిన కర్నూలు జిల్లా ప్రచారక్ ఆర్ఎస్ఎస్ వెంకట శేషు, మరియు ఎస్ ఎస్ ఎఫ్ కండ ధర్మ ప్రచారక్ గిడ్డయ్య పత్తికొండ వారు మాట్లాడుతూ,16 డిశంబర్ 1971 న భారత ఆర్మీ పాకిస్తాన్ ఆర్మీ మధ్య జరిగిన యుద్ధంలో పాకిస్తాన్ సైన్యపు 97,368 సైనికులను లొంగదీసి బంధించింది. ఇది ప్రపంచ చరిత్రలోనే ఒక అద్భుత విజయం. అందుకే డిసెంబర్ - 16 విజయ దివస్ ఈగౌరవపూర్ణమైన రోజున స్వయంసేవకుల బలము మరియు సామర్థ్యాల వృద్ధితోపాటు విజిగీషు ప్రవృత్తిని కలగజేయుటకు ప్రతీ సంవత్సరం డిసెంబర్ 16 న ప్రహార్ మహాయజ్ఞం జరుపుకు ంటున్నాము. ఈ కార్యక్రమము తుగ్గలి లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఆవరణములో జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ వెంకట శేషు కర్నూలు జిల్లా ప్రచారక్ మరియుగిడ్డయ్య పత్తికొండ ఖండ ధర్మ ప్రచారక్ మరియు తుగ్గలి గ్రామ ప్రజలు చెరువు నెట్టేకల్,మీసేవ శేఖర్ , కోట్ల అంజనేయ, గ్యాస్ రామంజి, మాని కింద కృష్ణ, హరిచంద్ర,పాల్గొన్నారు

# అన్నమయ్య జిల్లా నూతన అధ్యక్షుడుకి ఘన సత్కారం



**రాయచోటి డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ %oడ% కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు మరియు గుట్ట బాబు, మంగళవారం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్ ప్రీతం రెసిడెన్సీ వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నుకున్న అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు గారిని ఘనంగా సత్కరించి శాలువా, పూలమాలతో శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శివప్రసాద్ నాయుడు మాట్లాడుతూ, "సుగవాసి ప్రసాద్ బాబు గారు ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి అంకితమై, పార్టీ కార్యకర్తలకు సమర్ధవంతమైన నేతగా ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించే వ్యక్తి," అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీ నాయకులు మరియు పలువురు స్నేహితులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివరణ ఇచ్చిన గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భారతి





**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణం నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం భారతి వార్త పత్రికలలో కళాశాల క్రీడా మైదానం అభివృద్ధిని ఆటంక పరుస్తున్నట్లు వచ్చిన వార్తపై వివరణ ఇచ్చారు. కళాశాల ఫిజికల్ గ్రౌండ్ తన సొంత ఖర్చులతో లెవెలింగ్ చేస్తానని ముందుకు వచ్చారు. ఆ తర్వాత కొద్ది రోజులకు పబ్లిక్ ను ండి డబ్బులు వసూలు చేస్తు న్నట్లు తెలియడంతో అర్జెంటుగా రిటైల్డ్ రిపోర్టు సమర్పించమని ఆదేశించడం అయినది. కానీ ఈ రోజు వరకు అనేకసార్లు గుర్తుచేసినప్పటికీ రిపోర్టు సమర్పించలేదు. ఎవరెవరు గ్రౌండ్ అభివృద్ధిలో పాల్పంచుకుంటున్నారు. ఆ వివరాలు సమర్పించిన తర్వాత ఒక పద్ధతి ప్రకారం అభివృద్ధి చేయమని ప్రిన్సిపల్ చెప్పారు. అది నచ్చక నెల 15వ తేదీన సెలవులో ప్రిన్సిపాల్ ఉండగా ప్రెస్ మీట్ పెట్టి విద్యార్థులను క్లాస్ రూమ్ లో నుండి బయటికి రప్పించి అవస్తవాలను పత్రిక ప్రకటన చేశారు. పని గంటల ముందు మరియు తర్వాత సిమెంటు బెంచీలు దుర్వినియోగం అవుతున్నందులకు బెంచీలను విడదీసి ప్రక్కన ఉంచడం జరిగింది. ధ్వంసం కాలేదు కళాశాల విద్యా కమిషనర్ వారి ఉత్తర్వుల మేరకు క్రీడ మైదానాన్ని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ రూల్స్ ప్రకారం స్పోర్ట్స్ మరియు అకాడమిక్ కార్యకలాపాలకు మాత్రమే నిర్ణీత సమయంలో ఉపయోగించుకోవాలని అందుకు సంబంధించి స్టాఫ్ మీటింగ్ లో తీర్మానం చేయడం జరిగింది.

# బాపట్లలో విగ్రహాల ఏర్పాటుపై ద్వంద్వ వైఖరి తగదు

## కోన రఘుపతి

**బాపట్ల డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన ఇన్నాళ్లకు రావడం సంతోషకరమేనని, అయితే దీనికి సంబంధించి జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి వ్యాఖ్యానించారు. రాజకీయ కక్షలతో మరణించిన మహనీయుల విగ్రహాలను వివాదాస్పదం చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. వాజ్పేయి విగ్రహాన్ని జాతీయ రహదారిపై ఏర్పాటు చేయాలని ఏ కమిటీ నిర్ణయించిందో అధికారులు ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో అభివృద్ధి పనులలో భాగంగా తొలగించిన విగ్రహాలను ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై ఆల్ పార్టీ సమావేశం నిర్వహించి కమిటీ ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేశారు. ఆ నిర్ణయాలను అమలు చేయాలని కోరితే ఇప్పుడు మళ్లీ కొత్త కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులు తప్పించుకుంటున్నారని విమర్శించారు. వాజ్పేయి విగ్రహం ఏర్పాటు చేసిన అదే రహదారిపై గుర్రం జాషువా, అమరజీవి పొట్టి శ్రీరాములు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, నందమూరి తారక రామారావు వంటి మహనీయుల విగ్రహాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. వీరి విగ్రహాలు ఏర్పాటు చేస్తే తన తండ్రి కోన ప్రభాకర్ రావు గారి విగ్రహం కూడా ఏర్పాటు చేయాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే ఈ వివక్ష చూపుత ున్నారని ఆరోపించారు. తాను అధికారంలో ఉన్న సమయంలో తన తండ్రి విగ్రహాన్ని చట్టబద్ధంగా, విధి విధానాల ప్రకారమే ఏర్పాటు చేశానని, అప్పుడే చేయగలిగినా పద్ధతి పాటించానని కోన రఘుపతి తెలిపారు. ప్రస్తుతం ఈ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఏదైనా కోపం లేదా కక్ష ఉంటే తన మీద తీర్చుకోవాలని, కానీ మరణించిన మహనీయులపై కాదని హితవు పలికారు. ఇలాంటి నిర్ణయాలు కొనసాగితే ప్రజా ఉద్యమానికి దారి తీస్తాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజా సమస్యలను పరిష్కరించండి

# తాహసిల్దార్ వెంకటేశులు



**రామాపురం డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** ప్రజల సమస్యలపై అధికారులు దృష్టి పెట్టి వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రామాపురం తాహసిల్దార్ వెంకటేశులు ఎంపీడీవో జాషువా ఎస్సై శివకుమార్ లు తెలిపారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో తాహ సిల్దార్ ఎంపీడీవో జాషువా ఎస్సై శివకుమార్ సిబ్బంది మంగళవారం సాయంత్రం సమావేశం అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దారు వెంకటేశులు మాట్లాడుతూ రెవెన్యూ పరంగా సమస్యలు ప్రజా సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత విఆర్ఓలకు సూచించారు. అనంతరం ఎస్సై శివకుమార్ మాట ్లాడుతూ రెవెన్యూ. రైతుల సంబంధించిన సమస్యలు ప్రజా సమస్యలు ఉన్న పోలీస్. రెవిన్యూ డిపార్ట్మెంట్ కలిసి . సమన్వయంగా సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఎంపీడీవో జాషువా మాట్లాడుతూ. సచివాలయం సిబ్బంది విధులకు అక్రమంగా హాజరుకావాలని మరియు ప్రతిరోజు ఉదయం సాయంత్రం. బయోమెట్రి క్ వేయవలెనని ఆయన అన్నారు. సమయానికి సచివాలయాలకు వెళ్లి బయోమెట్రిక్ వేయకపోతే వారికి జీతాలు కట్టు అవుతాయని ఆయన అన్నారు. అనంతరం ఎస్ఐ శివకుమార్ను తాహసి ల్దార్ వెంకటేశులు ఎంపీడీవో గ్యాస్ వాలు శాలువాలు కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో. డిటి. కృపావతి మండల సర్వేయర్ వాసుదేవ రెడ్డి. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమద్ ఖాన్ గ్రామ విఆర్వోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిరివెళ్ళ ప్రభుత్వ పాఠశాలలో

# ఘనంగా శోభా నాగిరెడ్డి 57వ జయంతి వేడుకలు

**యామ గుర్రప్ప ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాల నిర్వహణ**

**శోభా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నాయకుల నివాళులు**

**విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకల పంపిణీ**

**చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకోవాలి**

**ఆళ్లగడ్డ అభివృద్ధిలో భూమా %-% శోభా నాగిరెడ్డి సేవలు చిరస్మరణీయం**

**రాయలసీమ రాజకీయాల్లో శక్తివంతమైన నాయకురాలిగా శోభా నాగిరెడ్డి**

**టిడిపి సీనియర్ నేత మాజీ జడ్పిటిసి యామ గుర్రప్ప**



**శిరివెళ్ళ : డిసెంబర్ 16 లి ప్రజా జ్యోతి.** శోభా నాగిరెడ్డి 57వ జయంతి సందర్భంగా శిరివెళ్ళ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొండబోయిన బాల చంద్రుడు, ఎంపీటీసీ యాయ శ్రీనివాసులు, టీడీపీ యువ నేత యామ శ్రీకాంత్, పసుల కిట్టు తదితర నాయకులు పాల్గొని శోభా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. శోభా నాగిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలను యామ గురప్ప చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ చదువుతోనే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా యామ గురప్ప మాట్లాడుతూ... ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం వారు నిరంతరం కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల అభివృద్ధికి శోభా నాగిరెడ్డి చేసిన సేవలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. అలాగే రాయలసీమ రాజకీయాల్లో శోభా నాగిరెడ్డి ఒక శక్తివంతమైన నాయకురాలిగా ఎదిగి, మహిళలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసిన ఆమె జీవితం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.












Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com